వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 22, మే, 2023 16 పేజీలు



## వరిధాన్యం దించుకోవడం లేదని దాన్యం తగులబెట్టిన రైతు



2 లో..

నర్సింహులపేట, ప్రభాతవార్త మండలంలోని పెద్దనాగారం స్టేజీ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశ్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లు ముందు రైతు తన ధాన్యాన్ని దించుకోవడం లేదని విసుగుచెందిన రైతు నిరసన వ్యక్తం చేసి ఏకంగా వరిధాన్యం తగులబెట్టిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.

## భూకబ్జాల బండిపై
# సిపికి ఫిర్యాదు



16లో..

నకిలీ ధస్తావేజులతో ఆక్రమణ చేశాడని ఆరోపణ

అంగబలం అర్ధబలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు

రోడ్డున పడనున్న నలబై కుటుంబాలు

సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అభ్యర్ధన

## కల్లోలంగా కాల్వపల్లి



2 లో..


















# కల్లోలంగా కాల్వపల్లి

### భీభత్సం సృష్టించిన గాలి దుమారం

### చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం

### కరెంటు స్థంబాలు కిందపడి చీకటిమయంగా గ్రామం

### కలెక్టర్ దృష్టికి కాల్వపల్లి సమస్య..



**మేడారం, ప్రభాతవార్త :** గాలిదుమారం సృష్టించిన భీభత్సానికి మారుమూల ప్రాంతమైన కాల్వపల్లి కల్లోలంగా మారింది. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం సమీపంలోని కాల్వపల్లిలో ఉన్నట్టుండి గాలిదుమారం లేసింది. విపరీతమైన గాలి వీచింది. దీంతో గ్రామంలోని తాటిచెట్లు, మిగతా చెట్లు, ఇండ్ల సమీపంలో ఉన్న చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. కరెంటు తీగలు తెగిపోయి రోజంతా కారుచీకట్లోనే గడిపారు. గాలి దుమారానికి రోడ్లపై ఉన్న దుమ్మంతా ఇండ్లపై పడింది. గ్రామస్తులంతా చీకట్లో ఏమి చేయాలో తోచక ఉక్కిరిబిక్కిరి అయిపోయారు. కరెంటు పోవడంతో భీభత్సమైన గాలి దుమారానికి భయాందోళనకు గురయ్యారు. గాలి దుమారం రావడంతో ఇండ్లపై గల రేకులు, పెంకులు కొట్టుకుపోయి చెల్లాచెదురుగా గ్రామంలో రోడ్లపై పడ్డాయి. కాల్వపెల్లిపై గాలి దుమారం దాడి చేసి కల్లోలం సృష్టించింది. ఈ విషయాన్ని మరుసటి రోజు అధికారులు కూడా తెలుసుకుని రాకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉందంటున్నారు. తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర గ్రామంలో పెళ్ళి జరుగుతుండగా ఆ శుభకార్యానికి హాజరైన తరుణంలో గాలి దుమారానికి చెట్టు పడి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రహించి యువకుల సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లను తొలగించారు. అంతేకాకుండా గ్రామస్తులతో గంట సేపు ఉండి మనోధైర్యాన్ని ఇచ్చారు.

**శోకసంద్రంలో కాల్వపెల్లి**

గాలి దుమారానికి గురైన కాల్వపల్లి గ్రామం శోకసంద్రంగా మారింది. గాలి దుమారం రావడంతో చెట్ల కొమ్మలు విరిగి ఇండ్లపై కప్పులు, రేకులు, గాలికి కొట్టుకుపోయాయి. గ్రామంలో గాలి దుమారం విపరీతంగా రావడంతో ఇండ్లల్లో కూడా గ్రామస్తులు లేకుండా చల్లాచెదురుగా పరుగులు తీశారు. ఆ కారు చీకట్లో ఏం చేయాలో తోచని స్థితిలో అమోమయం నెలకొంది. ఎన్నడూ లేని విధంగా కాల్వపల్లి గ్రామంలో గాలి దుమారం లేపిన కలకలం నుండి గ్రామస్తులు ఇంకా తేరుకోలేక పోతున్నారు. కాల్వపల్లి గ్రామంలో ప్రకృతి కన్నెర్ర చేసిందని గ్రామపెద్దలు ఆషాడపు మల్లయ్య, కొమురయ్య, సంపత్‌రెడ్డి, పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.

**కలెక్టర్ దృష్టికి కాల్వపల్లి సమస్య**


కాల్వపల్లి గ్రామాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య సందర్శించారు. గాలి దుమారానికి తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని తెలుసుకుని బాధితులను పరామర్శించారు. తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. గాలి దుమారంలో తీవ్రంగా గాయపడిన 8 మందిని పరామర్శించి మెరుగైన వైద్యం అందిస్తామని, భయపడవద్దని ధైర్యం చెప్పారు. అంతేకాకుండా ఇంటింటికి తిరిగి గ్రామస్తులందరికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ సమస్యను పలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ నుండి సహాయం అందేవిదంగా చూస్తామన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ కొమురం క్రాంతికుమార్, రెవెన్యూ అధికారి అనిల్‌కుమార్, విఆర్‌ఏ తదితరులు ఉన్నారు.





# వరిధాన్యం దించుకోవడం లేదని దాన్యంనే తగులబెట్టిన రైతు




Miller Acknowledgement

(మొదటి పేజీ తరువాయి..)

వివరాలు ఇలా ఉన్నాయి.... మరిపెడ మండలం ఇసంపెల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నలబాను ప్రకాష్ తాను పండించిన వరిధాన్యం ఐకేపి ద్వార అమ్ముకుని పెద్దనాగారం స్టేజీ వద్ద ఉన్న మిల్లుకు అలాట్‌మెంట్ కావడంతో అమ్ముకోవడానికి 3రోజుల క్రితమే వచ్చి ఆదివారం సాయిత్రం మిల్లులోకి వచ్చి భస్తాలు దించమని అడుగుతే తమకు స్టాక్ ఎక్కువగా ఉందని, దించుకోమని మిల్లు యాజమానులు తెలుపడంతో విసుకుచెందిన రైతు ట్రాక్టర్‌లో ఉన్న భస్తాలను కిందపడేసి తగులబెట్టిన విషయం వెలుగులోకి వచ్చింది.

# నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి పిలుపునిచ్చారు. భద్రాచలం పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఎగ్జామ్స్ రాసిన నిరుద్యోగులకు రూ.1లక్ష నష్టపరిహారం చెల్లించాలని, మంత్రి కేటీఆర్‌ను మంత్రి వర్గం నుండి బర్తర్ చేయాలనే ప్రధాన డిమాండ్లతో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అవిపీతి. లికేజ్, లిక్కర్ మాఫియా, కుటుంబ పాలనను అంతమొందించడం కోసం నిరుద్యోగులు, విద్యార్థులు, యువతి, యువకులు, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు కదిలివచ్చి నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్, బిట్రగుంట క్రాంతికుమార్, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎక్స్ఎక్స్ఎక్స్ చక్రవర్తి, చెలుబోయిన వెంకన్న, యడవల్లి శేషగిరిరావు, మండల కార్యదర్శి కే.శ్రీను, కిసాన్ మోర్చా అధ్యక్షులు జి.జయరాజు, దళిత మోర్చా అధ్యక్షులు క్రాంతిబాబు, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, సుదర్శన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా దేవాలయంలో ప్రభుత్వ విప్ రేగా ప్రత్యేక పూజలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 21:** ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేశ్లాపూర్ నాగోబా దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుకు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్‌తోపాటు రాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులు పొలెబోయిన అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు పడిగె అంజయ్య, సర్పంచ్ రాము, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ అవసరం



**కొత్తగూడెం, మే 21 – ప్రభాతవార్త:** ఎవరైనా సరే తమ తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉంటే వారితో సేవలు చేయించుకోవడానికి ఇష్టపడరు... వారికి కావాల్సినంత విశ్రాంతిని ఇవ్వడానికే ఎక్కువగా ఆలోచిస్తారు... అలానే వృద్ధాప్యంలో ఇంకెన్ని రోజులు కష్టపడి పదవిని అనుభవిస్తారు... ఇక మీరు సెలవు తీసుకుంటే యువరక్తం రాజకీయాల్లోకి అడుగుపెట్టి మరింత అభివృద్ధి చేసి చూపిస్తారు... ప్రభుత్వ కొలువుల్లో ఉన్నట్లుగానే రాజకీయాల్లో కూడా రిటైర్మెంట్ చాలా అవసరం అని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు అధినేత గడల శ్రీనివాసరావు హితవు పలికారు. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాల్వంచ జనహిత కార్యాలయం నుంచి ఉల్వనూరు వరకు జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గడల శ్రీనివాసరావు ఫోటోతో ఉన్న ఫేస్ మాస్కులను ధరించి యువత పాల్గొనడం విశేషం. అట్టహాసంగా జరిగిన ఈ భారీ ర్యాలీలో అడుగడుగునా నృత్యాలతో, పూల దండలతో, మంగళ హారతులతో గడలకు జనం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గడల శ్రీనివాసరావు ఘాటైన విమర్శలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మీరు ఇక రిటైర్మెంట్ తీసుకోవాల్సిందేనని, 80 ఏళ్ల వయస్సులో మిమ్మల్ని ఇంకా కష్టపెట్టడం సరికాదని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఆయన తనయుడు ఇంకెన్ని రోజులు జనాలను బెదరిస్తారని, వారి ఆగడాలకు ప్రజలకు చెక్ పెట్టే రోజులు దగ్గరపడ్డాయని చెప్పారురు. మరో నాలుగు నెలలు ఓపిక పట్టండి ... అన్ని సెట్ అవుతాయని చెప్పారు. గడల ప్రోగ్రాంకు వెళ్తే పదవులు పీకేస్తారా... దళిత బందు ఆపుతారా... అది చేస్తా ఇది చేస్తా అనే బెదిరింపులు ఇంకెన్నాళ్లు సాగవని ఆయన ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఎంతో కాలంగా అవసరమైన 24 గంటల ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారం రోజుల్లోనే అమలులోకి వస్తుందని, ఇంకా సరైన వైద్యుల పర్యవేక్షణలో మంచి సిబ్బందిని పంపిస్తామని అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ఉజ్వల భవిష్యత్తు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా గత రెండు సంవత్సరాలుగా జిల్లా పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఎంతమంది ఎన్ని ఆటంకాలు సృష్టించినా తమ ట్రస్టు ప్రజా సేవ కార్యక్రమాలు ఆగవని, తన జీవితం ప్రజా సేవకే అంకితం చేశామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉల్వనూరు సర్పంచ్ వాసం రుద్ర, ఉప సర్పంచ్ బర్ల లక్ష్మణ్‌రావు, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుగా మందడపు ప్రజల్లో చిరస్మరణీయుడు

**-మల్లారంలో వర్ధంతివేడుకల్లో సిపిఐ రాష్ట్రకార్యదర్శి 'కూనంనేని'-చింతకాని,బోనకల్,మధిర మండలాల్లో పర్యటించిన కూనంనేని**

*మధిర,మే21(ప్రభాతవార్త*

పేద బడుగువర్గాలు రైతులు కార్మికుల సమస్యలపై అలుపెరుగని ఉద్యమపోరాటాలను నిర్వహించి కమ్యూనిస్టు సిద్దాంతానికి కట్టుబడి తుదివరకు పనిచేసిన మందడపు నాగేశ్వరరావు ఈప్రాంత ప్రజల మనసుల్లో సుస్థిరస్థానం పొందారని సిపిఐ రాష్ట్రకార్యదర్శి, మాజీ ఎమ్మెల్యేకూనంనేనిసాంబశివరావు పేర్కొన్నారు. మాజీ సిపిఐ జిల్లా నాయకుడు స్వర్గీయ మందడపు నాగేశ్వరరావు ద్వితీయవర్ధంతిసభ ఆదివారం మండల పరిధిలోని మల్లారం గ్రామంలో నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటుచేసిన మందడపు కాంశ్యవిగ్రహానికి కూనంనేనితో పాటు రాష్ట్రనాయకుడు బాగంహేమంతరావు,జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్,బెజవాడరవిబాబు లతో పాటు పలువురు హాజరై నివాళులర్పించారు. అనంతరం వర్ధంతిసభలో లో వారు మాట్లాడుతూ దేశంలో ప్రజల హక్కులను కాపాడుతూ, పేదవర్గాలకు, కార్మికకర్షకులకు రైతుకూలీలకు అండగా బూర్జువా ప్రభుత్వవిధానాలకు, ప్రజావ్యతిరేక చర్యలకు, చట్టాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలు చేసిన చేస్తున్న పోరాటాల ఫలితంగానే ప్రస్తుతం అరకొరగానైనా ఆయా వర్గాలకు మేలు జరుగుతోందన్నారు. రాజ్యంలో ప్రజావ్యతిరేక



పాలన, ప్రజలకు సమస్యలు ఉత్పన్నమైనంతకాలం కమ్యూనిస్టు పార్టీలు తమ పోరాటాన్ని కొనసాగిస్తాయన్నారు. కమ్యూనిస్టులు లేకుంటే పాలించే ప్రభుత్వాల నియంతృత్వం ఎలా ఉంటుందన్న దానికి నేడు దేశంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రభుత్వపాలనా విధానాలే నిదర్శనమన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలకు దేశస్వాతంత్ర్యపోరాటాలకు, తెలంగాణ సాయుధపోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమాలకు కేంద్రంగా ఉన్న మధిరప్రాంతంలో ముప్పయి ఏండ్లపాటు విద్యార్థిదశ నుండి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా అంచలంచెలుగా ఎదిగిన మందడపు నాగేశ్వరరావు, ఆయన సతీమణి మందడపురాణి ఈప్రాంతంలో జరిగిన అనేక ప్రజాపోరాటాల్లో నిర్వహించిన పాత్ర అనిర్వచనీయమైనదన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రజాక్షేత్రంలో తుదివరకు కమ్యూనిస్టుగానే ఆయన ఆశయసాధనకు, ఈప్రాంత ప్రజలకు అండగా ముందుకుసాగేందుకు సిద్దమైన నాగేశ్వరరావు సతీమణి రాణి,కుమారులు ధర్మతేజ,ఫణితేజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని నాయకులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు జమ్ములజితేంతర్‌రెడ్డి, పెరుమాళ్ళపల్లిప్రకాశరావు, మడుపల్లిలక్ష్మన్,యంగల ఆనందరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.గ్రామాల్లో పర్యటించిన కూనంనేని :చింతకాని,బోనకల్, మధిర మండలాల పరిధిలో నేరెడ, బ్రాహ్మణపల్లి,కలకోట, సిరిపురం,మధిర,మడుపల్లి,మల్లారం గ్రామాలలో కూనంనేని పర్యటించారు. పార్టీ కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించిన ఆయన జూన్4న కొత్తగూడెంలో నిర్వహించనున్న పార్టీ మహాసభను విజయవంతం చేయాలని, భవిష్యత్ ఎన్నికల దృష్ట్యా పార్టీనిర్మాణాత్మక బలోపేతంపై దృష్టిసారించాలని ఆయన శ్రేణులను కోరారు.

# ఘనంగా రాజీవ్‌వర్ధంతి వేడుకలు

*మధిర,మే21(ప్రభాతవార్త*

మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధి వర్ధంతివేడుకలను శనివారం మండల,పట్టణ కాంగ్రెస్‌పార్టీ కమిటీల ఆధ్వర్యంలో మధిరపట్టణంలో గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు. మధిరలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆపార్టీ మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టి కిశోర్‌తో పాటు నాయకులు రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. యువతే దేశానికి భవిష్యత్ అన్న నినాదంతో దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి బాటలు వేసిన ఘనత రాజీవ్‌గాంధీదేనన్నారు. దేశ ప్రధానిగా ఐటి రంగంతో పాటు పారిశ్రామీకరణ, ఉపాధిరంగాలను అభివృద్ది చేసే ప్రణాళికాయుత నిర్ణయాలతో పాటు ప్రజాసంక్షేమానికి దేశభద్రతకు ఆయన తీసుకున్న పాలనాపర నిర్ణయాలు నేటి ప్రభుత్వాలకు మార్గదర్శకాలుగా నిలిచాయన్నారు. దేశం కోసం ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి రాజనీతిజ్ఞుడు రాజీవ్‌గాంధి అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కోనాధనికుమార్, తిరువేదులవెంకటేశ్వర్లు, దారాబాలరాజు, తలుపులవెంకటేశ్వర్లు, కర్నాటిరామారావు, మాగంప్రసాద్, జహంగీర్, పులిబండ్ల చిట్టి బాబు, పారువల్లి విజయ్‌కుమార్, తూమాటినవీన్‌రెడ్డి, ఆదిమూలంశ్రీను, రాజేందర్, సందీప్, చక్రి, బిట్రఉద్దండయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.జిలుగుమాడులో :



మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో మండల కాంగ్రెస్‌మాజీఅధ్యక్షుడు జవ్వాజిఆనందరావు,యూత్ నాయకుడు దొర్నాలవెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జవ్వాజిఆనందరావు పాల్గొని నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన చేసిన సేవలను నాయకులు ప్రస్తుతించారు. రాజీవ్‌గాంధి తన చివరిశ్వాస వరకు దేశప్రగతికోసం కృషిచేసారన్నారు. గ్రామంలోని ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఈకార్యక్రమానికి హాజరై రాజీవ్‌గాంధి విగ్రహానికి

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*తిరుమలగిరి 21 (ప్రభాతవార్త*

తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1984 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చనిపోయిన తోటి విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాలకు ఆర్థికసాయం అందించారు. అనంతరం అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హుస్సేన్, భూపాల్‌రెడ్డి, అశోక్, దీనదయాళ్, మణికుమార్, చోల్లేటి రాములు, కాంతయ్య, వెంకన్న, గోవర్ధన్, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

*కల్లూరు, మే 21, (ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని ముచ్చవరం శివారు బాలాజీ నగర్‌లో ఆదివారం ఉదయం చింతపల్లి రామలక్ష్మి (45) అనే మహిళ ఆదివారం ఉదయం ఇంటి ముందు ఉన్న విద్యుత్ మోటార్‌కు ఆనుకుని ఉన్న జీ వైర్‌కు విద్యుత్ ఎర్త్ కావడంతో మంచినీటి కోసం మోటర్ వేయగా విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఆమెకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. రామలక్ష్మి కుటుంబాన్ని సర్పంచ్ గంగవరపు శ్రీనివాసరావు, పంచాయితీ పాలకవర్గం, ప్రముఖులు సరాబు వెంకటేశ్వరరావు తదితరులు పరామర్శించి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తిమృతి

*మధిర,మే21(ప్రభాతవార్త*

మధిర జిఆర్‌పి రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని తొండల గోపవరం-ఎర్రుపాలెం రైల్వేస్టేషన్ల మద్య కట్లేరుబ్రిడ్జి ప్రాంతంలో గుర్తుతెలియని రైలుకిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. ఈసంఘటనకు సంబందించి అందిన సమాచారం మేరకు జిఆర్‌పి హెచ్‌సి సోపర్ల వేణుగోపాలరెడ్డి సంఘటనాస్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు.



మృతుడు సుమారు(40) ఏళ్ల వయస్సుకలిగిన వాడై ఉన్నాడని, ఇతని చేతిపై కృష్ణభగవానుడి పచ్చబొట్టు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇతనికి సంబందించిన ఎటువంటి ఆధారాలు లభించలేదని, మృతదేహాన్ని గుర్తించిన వారెవరైనా 9963641484,9010226679 నెంబర్లకు ఫోన్‌చేసి సంప్రదించాలని హెచ్‌సి కోరారు. జిఆర్‌పి ఖమ్మం ఎస్ఐ కేసు నమోదుచేయగా, తాము దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## యువతిపై అదృశ్యం కేసు నమోదు

*గార్ల, మే21 (ప్రభాతవార్త:*



కుట్టుమిషన్ వద్దకు వెళ్ళి వస్తానని ఇంటివద్ద చెప్పివెళ్ళిన ఓ యువతి అదృశ్యమైన సంఘటన మండల పరిధి పీక్లితండా గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి పీక్లితండా గ్రామానికి చెందిన గౌరిశెట్టి రమేష్ కుమార్తె ప్రత్యూష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని గురుకుల కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. వేసవి సెలవులపై పీక్లితండా గ్రామానికి రావడం జరిగిందని, ఈక్రమంలో ఈనెల20వ తేదీ శనివారం సాయంత్రం సుమారు 4గంటల సమయంలో ప్రత్యూష కుట్టుమిషన్ వద్దకు వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి రాత్రిసమయమైనా ఎంతకి రాకపోవడంతో తల్లిదండ్రులు గ్రామంలోని బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకి తెలియరాలెదని ఫిర్యాదులో పేర్కోంటు తండ్రి రమేష్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మాజీప్రదాని రాజీవ్‌గాంధికి ఘననివాళి



*గార్ల, మే21 (ప్రభాతవార్త:*

దివంగతనేత మాజీప్రధాని రాజీవ్‌గాంధికి మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో ఘననివాలి అర్పించారు. రాజీవ్‌గాంధి 32వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కాంగ్రేస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ ఆద్వర్యంలో స్థానిక సీతంపేట రోడ్‌లోని రాజీవ్‌గాంధి కాంస్య విగ్రహానికి గార్ల2 ఎంపిటిసి పసుపులేటి సుజాత రామారావు, నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు దేశప్రధాని హయాంలో రాజీవ్‌గాంధి మొట్టమొదటి సారిగా ఐటిరంగాన్ని ప్రవేశపెట్టి అభివృద్ధికి కృషిచేశారన్నారు. అంతేకాకుండా ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి జాతికి అంకితం చేసి దేశాభివృద్ధికి పాటుపడటమే కాక నిరుద్యోగ నిర్మూలనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను స్పూర్తిగా తీసుకొని సాధనకోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పసుపులేటి సుజాత, స్త్రీశక్తి జాతీయ అవార్డు గ్రహిత పార్టి నాయకురాలు శంషాద్‌బేగం, నాయకులు జెన్నయ్య, పసుపులేటి రామారావు, గంధసిరి నానిగౌడ్, వెంకటేశ్వర్లు, గుగులోత్ హరినాయక్, ఎర్రభద్రునాయక్, కొండపల్లి సత్యం, ప్రిండ్రాల వెంకన్న, సుధాకర్, తదితరులున్నారు.

## ఘనంగా నివాళ్ళు అర్పించిన సిపిఐ



*గార్ల, మే21 (ప్రభాతవార్త:*

మండల పరిధి రాంపురం గ్రామంలో గుండెపోటుతో మరణించిన గ్రామానికి చెందిన రేషన్ డీలర్ అజ్మీర సురేష్‌కు మండల సిపిఐ పార్టి ఆద్వర్యంలో ఘనంగానివాళ్ళు అర్పించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి వైస్‌ఎంపిపి రాంపురం ఎంపిటిసి పార్టి రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ నాయకులతో కలిసి ఆదివారం గ్రామంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్దాంజలీ ఘటించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి మనోధైర్యం అందించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి జంపాల వెంకన్న, వివిధ పార్టిల నాయకులు గుండా వెంకటరెడ్డి, దార్ల నగేష్, సింగు రమేష్, అమృతమ్మ, వెంకట నర్సమ్మ, ఎల్లంకి లాలు, తదితరులు ఉన్నారు.

# కాటారం వార్త

## నాచారంలో పూరి గుడిసే దగ్ధం

మల్హర్‌రావు, మే 21, ప్రభాతవార్త



మండలంలోని నాచారం గ్రామంలో నాయకపోడు ఆదివాసీ గిరిజన కుటుంబానికి చెందిన కలవేణి సమ్మయ్యకు చెందిన పూరి గుడిసే విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం అయిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులతో పాటు సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కూలీ పనులకు వెళ్లిన తరువాత ఇంట్లో ఆకస్మాత్తుగా మంటు చెలరేగగా చుట్టు పక్కల వారు గమనించి మంటలు అదుపులోకి తీసుకొచ్చేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇంట్లో ఉన్న వస్తువులు, నగదు పూర్తిగా కాలి సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## గాలివాన బీభత్సంతో అరటితోట నేలమట్టం

రేగొండ, మే 21, ప్రభాతవార్త



మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన పర్ష సురేష్ తనకున్న వ్యవసాయ భూమిలో 1.50అరటితోట శనివారం ఈదురు గాలులకు కురిసిన వర్షానికి పూర్తిగా నేలమట్టమయ్యింది. ఆరుగాలం కష్టపడితే పంట చేతికొచ్చే సమయానికి పూర్తిగా నేలమట్టం కావడం వల్ల రైతు బోరున విలపించాడు. రూ.2లక్షలు అప్పులు చేసి పెటుట్బడితో అరటితోట వేసినట్లు తెలిపాడు. తనను ఎలాగైన ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు పర్ష సురేష్ బోరున విలపిస్తు తెలిపాడు.

## అన్ని విధాలుగా అండగా ఉంటాం..

మొగుళ్లపల్లి, మే 21, ప్రభాతవార్త

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మండలకేంద్రానికి చెందిన శనిగరపు రమేషన కుటుంబాన్ని తెలంగాణ తొలి శాసన సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి ఆదివారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్ కుటుంబ పరిస్థితిని బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పూర్ణచందర్ రావు మాజీ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాడు. అనంతరం సిరికొండ మాట్లాడుతూ..నిరుపేద కుటుంబానికి చెందిన శనిగరపు రమేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని, వారి పిల్లల భవిష్యత్తు, కుటుంబ సభ్యుల భవిష్యత్తు బిఆర్‌ఎస్ ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట నర్సింహరెడ్డి, ముర్తిలింగం తదితరులు ఉన్నారు.



# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

కాటారం, మే 21, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార అసమాన సమాజంగా ఉన్న భారతదేశాన్ని ఒకే తాటిపై నిలపిన మహోన్నతమైన వ్యక్తి రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువకులు దేశ భవిష్యత్తులో ప్రధానమైన భాగస్వామ్యంగా ఉండాలని 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశ చరిత్రలో అందరికీ కంటే తక్కువ వయస్సులో 40సంవత్సరాలకే ప్రధాని పీఠాన్ని అధిష్టించి రికార్డు నెలకొల్పినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డితో పాటు మహిళా కాంగ్రెష్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు మల్లయ్య, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంగోతు సుగుణ, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న, మంథని నియోజకవర్గ ప్రచార కమిటీ ఛైర్మన్ కారెంగల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చీమల వెంకటస్వామి, కొత్తపల్లి సర్పంచ్ రఘురాం నాయక్, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతి రెడ్డి, మంత్రి రాజు, కుంభం రమేషన రెడ్డి, షఫీ, ప్రభుదాస్, మంత్రి ప్రభాకర్, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐ శాఖాన్‌కు ఉత్తమ రివార్డ్

చిట్యాల, మే 21, ప్రభాతవార్త



ట్రాఫిక్ విభాగంలో ఉత్తమ సేవలు కనబరిచిన చిట్యాల ఎస్ఐ శాఖాన్‌కు ఉత్తమ రివార్డు లభించింది. ఈమేరకు జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి, డిఎస్పి అడ్లూరి రాములు చేతుల మీదుగా రివార్డును అందుకున్నారు. తన సేవలను గుర్తించి, తనకు రివార్డు అందించిన పోలీస్ బాస్‌లకు ఎస్ఐ శాఖాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి యాదవ సంఘం ఆర్థిక సహాయం

చిట్యాల, మే 21, ప్రభాతవార్త



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతిగనర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన దానవేణి తిరుపతికి యాదవ సంఘం ఆర్థిక భరోసా కల్పించింది. ఈమేరకు ఆదివారం శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ.35వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి యాదవ కులసంఘం దాతృత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు అబ్బేంగుల రాజయ్య, బుట్టి ఉపేందర్, కొప్పుల కుమార్, జెట్టి తిరుపతి, దానవీణ రాజ కొమురయ్య, అశోక్, నరేష్, ఓదేలు, సమ్మయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగించాలి

చిట్యాల, మే 21, ప్రభాతవార్త



మాజీ ప్రదాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్‌లు అన్నారు. మండలకేంద్రంలో రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుకల రాజ కొమురయ్య, నరేష్, రాజమౌళి, బుర్ర లక్ష్మణ్, మార్కండేయ, రవీందర్ తదితరులు ఉన్నారు.

## జారిన గీతా కార్మికుని కాలు.. కాపాడిన తోటి కార్మికులు

చిట్యాల, మే 21, ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన గోపగాని రవి అనే గీతా కార్మికుడు ప్రమాదవశాత్తు కాలుజారి చెట్టు మధ్యలో నిలిచిపోయాడు. గమనించిన తోటి గీతా కార్మికులు రవిని సురక్షితంగా కిందికి దింపారు. రవి తన వృత్తిలో భాగంగా ఆదివారం సాయంత్రం కల్లు గీయడానికి తాటిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమావశాత్తు కాలుజారి(మోకు ఎత్తి) వెల్లకిలా వ్రేలాడి మధ్యలో లేచిపోయాడు. కేకలు వేయడంతో గమనించిన తోటి కార్మికులు తాటిచెట్టు ఎక్కి సురక్షితంగా రవిని కిందికి దింపినట్లు గ్రామస్థులు తెలిపారు. అనంతరం రవిని స్థానిక సివిల్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



# వధూవరులకు మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం

రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక ఎంపీటీసీ ఐత రామ్ చందర్ సోదరుని కూతురు ఐత స్వప్న-రమేష్ వివిహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రైతు బంధువు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు తౌడిశెట్టి రామారావు, ముద్రబోయిన సుధాకర్, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బాని సింహాద్రి, ఐత రవి తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి దిశా,నిర్దేశం చూపిన మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ



రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)

దేశానికి దిశా నిర్దేశం చూపిన యార్గదర్శకుడు భారత మాజీ ప్రధాని భారత రత్న రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 32వ వర్ధంతి సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్‌తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ చేసిన సేవలను కొనియాడారు. రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని నవశకంలోకి నడిపించిన గొప్ప నాయకుడని అన్నారు. దేశ యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని దేశం ఎంతో అభివృద్ధి చెందిందని కులాలకు మతాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశ ప్రజలను కులాలు, మతాలుగా విడగొడుతూ చిచ్చు పెడుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తిరుమల కృష్ణమాచార్యులు, మచ్చ నిలయ, సిరికొండ కృష్ణారెడ్డి, నారాయణ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు గబ్బెట బాబు, ఇల్లందుల భగవాన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనివాస్‌నాయక్, రాయపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్, కుంట రాజు, గారె బిక్షపతి, గుగులోతు యాకుబ్, మునావత్ వెంకట్, ఎండి మైన్, బైరుపాక రవి, పాపిడి కాల అంజి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తూకం పేరుతో మోసం చేస్తున్న మిల్లు యజమానులు

## -తనిఖీలలో బయటపడిన మోసం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగాం :

తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న చీటకోడూరులోని సోమేశ్వర ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌లో తనిఖీలు నిర్వహించి మిల్లు వారిపై చర్యలకోసం జనగామ పోలీసులకు అప్పగించిన సంఘటన ఆదివారం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చీటకోడూరులోని సోమేశ్వర ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌లో సీపీ ఏవీ.రంగనాథ్ టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు టీం ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు తీసుకవచ్చిన ధాన్యాన్ని ఐకేపీ నుంచి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు తరుగు తీసి రైస్‌మిల్లుకు పంపించగా నాణ్యతపేరుతో సోమేశ్వర రైస్‌మిల్లు వారు అదనంగా మరో ఐదు కేజీలు తరుగు తీస్తున్నారన్న ఖచ్చితమైన సమాచారం మేరకు రైస్‌మిల్లుపై రైడ్ చేయగా పాలకుర్తికి చెందిన కొలు రైతు బెల్లి దిలీప్ తనకు చెందిన 156బస్తాల ధాన్యాన్ని పాలకుర్తి చాకలి ఐలమ్మ ఐకేపీ సెంటర్‌కు తీసుకరాగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం తరుగు, తూకంపోను మొత్తం 62.4క్వింటాళ్లు రాగా, అట్టి ధాన్యాన్ని ఐకేపీ సెంటర్ స్టాఫ్ అసిస్టెంట్ అయిన రాసాల దయాకర్ ట్రాక్‌షీట్‌లో సోమేశ్వర రైస్‌మిల్లు యజమాని అయినా మాశెట్టి సంతోష్ సంతకంను అట్టి ట్రాక్ షీట్‌పై తీసుకుని రైతును వెళ్లమని చెప్పి ట్రాక్‌షీట్‌ను రైస్‌మిల్లు వారు తీసుకుని ఒక బస్తాకు రెండు కేజీల చొప్పున తిరిగి తగ్గించి 156బస్తలకు మూడుక్వింటాళ్ల 12కేజీల తరుగు, తాలు, మట్టి, తేమ పేరుతో తగ్గించినట్లు తగ్గించి దానిని కవర్ చేసుకోవడానికి ఒక ఫేక్ ట్రాక్‌షీట్‌ను తయారుచేసి దానిపై 156కేజీలు ఐకేపీ నుంచి వచ్చిన దానికి బదులు 149కేజీలు వచ్చినట్లుగా మార్చి మిల్లువారు రైతును మోసం చేయడమే కాకుండా అట్టి ట్రాక్టర్ తూకం కూడా ఉన్నదాని కన్నా ఎక్కువ బిల్లులో చూపించడం జరిగిందన్నారు. ట్రాక్టర్ వెయిట్‌ను 36.20కేజీలు ఉండగా మోసపూరితంగా తరుగు, తాలు పేరుతో తీసిన ఏడుబస్తాలను కూడా ట్రాక్టర్‌లో వేసి ట్రాక్టర్ బరువును 39.80క్వింటాలుగా (3.60క్వింటాలు ఎక్కువ చూపించి) మొత్తం రెండుక్వింటాళ్ల 80కేజీలతోపాటు మూడుక్వింటాళ్ల 60కేజీలు మోసపూరితంగా తగ్గించి చూపించినట్లు తెలిపారు. ఇలా ఇతర రైతులను కూడా మోసం చేస్తున్నారన్న సమాచారం మేరకు సదర మిల్లువారిపై తదుపరి చర్యలకోసం జనగామ పోలీస్‌లకు అప్పగించడం జరిగిందన్నారు. ఎవరైనా రైస్‌మిల్లు యాజమాన్యం ఇటువంటి మోసాలకు పాల్పడితే రైతులు నిర్భయంగా టాస్క్‌ఫోర్స్ సీఐ అల్లం రాంబాబు సెల్‌ఫోన్ 8712685282 నంబర్‌కు సమాచారం తెలుపవచ్చునని తెలిపారు.






## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)



మండలంలోని కొండూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒడె రామస్వామి, తొర్రూరు మున్సిపాలిటి మాజీ కమీషనర్ గుండెబాబు, సోదరుడు గుండె చిరంజీవి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ మరణించగా ఆదివారం వారి అంతిమయాత్రలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్ని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## విద్యుద్ఘాతంతో పంట దగ్ధం

పర్వతగిరి, మే 21, (ప్రభాతవార్త)



మండలంలోని చింత నెకొంనకడ గ్రామంలో శనివారం రాత్రి ఈదురుగాలులు వీయడంతో కరెంటు వైర్ తెగిపడి గ్రామానికి చెందిన వీరారవు పిచ్చిరెడ్డి మొక్కజొన్న చేను దగ్ధమైంది. ఎకరంన్నర మొక్కజొన్న చేను దగ్ధమై మొక్కజొన్న కంకుల కాలిపోవడంతో సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

## మేరు పరపతి సంఘం మండల కమిటీ ఎన్నిక

రాయపర్తి, మే 21, (ప్రభాతవార్త)

మేరు పరపతి సంఘం మండల కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో సభ్యుల సమక్షంలో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉండబడిన మేరు కులస్తుల మండల కమిటిని ఎన్నికల పరిశీలకుడు కే.విద్యాసాగర్, ఎన్నికల అధికారి శ్రీనివాస్, అడహాక్ కమిటీ కన్వీనర్ పెండ్యాల హరిప్రసాద్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మదేని నారాయణ, ఉపాధ్యక్షులుగా గట్ల సదానందం ప్రధా కార్యదర్శి బామిదేవి కోటేశ్వర్, కోశాధికారిగా గూడూరు వెంకటేశ్వర్లు, 18 మంది కమిటీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నారాయణ, కోటేశ్వర్‌లు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు అని సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు అన్నారు. రామగిరికుమార్, గట్ల కిరణ్,



# భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను నర్సంపేట కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. దేశంలో కంప్యూటర్ యుగానికి ఆద్యుడు ఓటు హక్కు వయస్సు 21 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు కుదించి యువతకు ఓటు హక్కు కలిపించి దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ తీసుకువచ్చి గ్రామాలకు ఒక రూపు తీసుకువచ్చిన మహనుభావుడు భారతదేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలల వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, వరంగల్ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు మెరుగు సాంబయ్య, ముత్తినేని వెంకన్న, నూనె పద్మ, ఇస్లావత్ పద్మ, ఆడెపు రమాదేవి, కంచర్ల వెంకన్న, ఒర్సు సాంబయ్య, నాదేం నగేష్, మోటం రవికుమార్, గొర్రె నవీన్, పొన్నం నరసింహారెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, సంధ్య, రజిత, సాయి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హంస వీరేంద్రనాథ్, బీజీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆకుల అశోక్, నాయకులు జెపాల్ రెడ్డి, వనపర్తి చేరాలు, దొంతి బాబు, హంస బ్రహ్మయ్య, మోహన్ రెడ్డి, యువ నాయకులు లక్క విజేందర్, హంస నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ మండల కేంద్రంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సెంటర్లో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజకొండ రఘు, రెడ్లవాడ మరియు గొల్లకుంట ఎంపీటీసీలు మాలోతు రవి నాయక్, కునుసోతు సరోజ శంకర్, ఓబీసీ మండల అధ్యక్షులు మాతాటి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస్, గంధం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూమి పట్టాభూమే..!

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

పట్టణంలోని 204 సర్వే నెంబర్లో ఉన్న 20 గుంటల భూమి పట్టా భూమే అని బాధితులు తెలిపారు. నర్సంపేటకు చెందిన నంగునూరి మహబూబ్‌రెడ్డి 1961లో ఈ సర్వే నెంబర్లో ఉన్న ఆరు ఎకరాల 28 గుంటల భూమిలో నుండి ఆరు ఎకరాల 8గుంటల భూమి మాత్రమే అప్పటి గవర్నర్‌కు డాక్యుమెంట్ నెంబర్ 31/62 ప్రకారం గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ భూమిలో గిరిజన అభివృద్ధి సంస్థ ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించడం జరిగింది. మిగతా 20 గుంటల భూమిని మహబూబ్‌రెడ్డి కుమారుడైనా నంగునూరి శ్రీనివాస్ పేరుమీద 1997లో హైకోర్టు నుంచి లీగల్ ఆర్డర్ తీసుకొని పట్టా చేయించుకున్నాడు. అప్పటి కలెక్టర్, ఆర్డీవో ఎంఆర్వోలు, పూర్తి విచారణ చేసి నంగునూరి శ్రీనివాస్ పేరుమీద పట్టా అందించగా అతడు తన అవసరం నిమిత్తం కొంత మంది ప్రైవేటు వ్యక్తులకు భూమిని విక్రయించాడు. అయితే ఇటీవల కాలంలో కొంత మంది నిరుపేదలు 204 సర్వే నెంబర్లో ఖాళీగా ఉన్న భూమిలో గుడిసెలు వసుకొని నివాసం ఉంటున్నారు. ఖాళీగా ఉన్న భూమిని శ్రీనివాస్‌రావు నుంచి కొనుగోలు చేసిన వారు చదును చేస్తుండగా ఇది కూడా ప్రభుత్వ భూమే అని కొంత మంది తిరగబడుతున్న సంఘటన జరుగుతుంది. కానీ ఇట్టి భూమి ని కొనుగోలు చేసిన వ్యక్తులు రెవిన్యూ రికార్డులో తమ పేర ఎక్కించుకోవడం జరిగింది. సంబంధిత తహసీల్దార్ చేత కూడా పట్టాలు చేయించుకొని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన 58, 59 జీవో ప్రకారం అట్టి భూమికి ఎల్ఆర్ఎస్ కట్టుకొని అనుమతులు తీసుకున్నారు. ఇట్టి భూమి ప్రభుత్వ భూమి కాదని ముమ్మాటికి పట్టా భూమే అని బాధితులు వాపోయారు. కొంత మంది కావాలనే ప్రభుత్వ భూమి అని ప్రచారం చేస్తూ అడ్డుపడటం సరికాదని ఇట్టి భూమిపై వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# లింగగిరిలో విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఆదివారం జరిగాయి. స్థానిక గీత పారిశ్రామిక సహకార సంఘం వారి ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామితో పాటు సురమాంబ, ఎల్లమ్మతల్లి, వనమైసమ్మ దేవతల విగ్రహాల పునఃప్రతిష్టాపన వేడుకలకు జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక గౌడ కులస్తులతో కలిసి వేడుకల్లో పాల్గొని విగ్రహాల పునఃప్రతిష్టాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గౌడ కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. తమ యొక్క ఇష్టదైవమైన కంఠ మహేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కాగా ఈ వేడుకలకు విచ్చేసిన జడ్పీ ఫ్లోర్‌లీడర్‌ను స్థానిక గౌడ సంఘం పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, గౌడ సంఘం బాధ్యులు, పులి చిన్నరమేష్, పులి పెద్ద రమేష్, పరకాల రాజన్న, పరకాల వెంకటమల్లు, మల్లం సాగర్, పులి సుమన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, బూరుగు రాజశేఖర్, మాజీ జడ్పీటీసి, మాజీ ఎంపిపిలు జున్నుతుల రాంరెడ్డి, జక్క అశోక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు శ్రీనివాస్, మెడబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జల్లిలో గొడవ పలువురిపై కేసు నమోదు

**చెన్నారావుపేట,:** మండలంలోని జల్లి గ్రామంలో జరిగిన గొడవలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. స్థానిక మున్నూరుకాపు సంఘం గ్రామ అధ్యక్ష ఎన్నికలు ఆదివారం నిర్వహించారన్నారు. చిన్నపాటి గొడవతో ఇరు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీంతో పలువురికి గాయాలు కాగా పరస్పరం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరు వర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# నర్సంపేట వార్త

## రెడ్డి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



నర్సంపేట, మే 21, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణము యందు ఆదివారం రెడ్డి కార్యాలయ వేదిక యందు రెడ్డి సంక్షేమ పరపతి సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి, ఎర్ర యాకుబ్‌రెడ్డిల ఆధ్వర్యంలో రెడ్డి ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ విడుదల చేసి మాట్లాడుతూ చట్ట భద్రతతో కూడిన రెడ్డి కార్పొరేషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మరియు ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రెడ్డి ఆత్మీయ సమ్మేళన సమావేశం రెడ్డి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ (రెడ్డి ఐకెపి) ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జూన్ 1వ తారీకు గురువారం హన్మకొండ జిల్లా మడికొండలో రెడ్డి కన్వెన్షన్ హాల్ నందు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డి కుల బాంధవులు ప్రతి గ్రామంలో నుండి ఏకమై అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోతె తిరుపతి రెడ్డి, మల్లాడి రవీందర్ రెడ్డి, బొమ్మిన పెల్లి కేశవరెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, చెరుకుపల్లి గోపాల్ రెడ్డి, బొద్దిరెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏఐసీసీ సభ్యులు దొంతి



నెక్కొండ, మే 21, ప్రభాతవార్త

నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామం నెక్కొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ కుమారై ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఏఐసీసీ సభ్యులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నర్సంపేట నియోజకవర్గం టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, తోకల శ్రీనివాస్ రెడ్డి, బోడ శ్రీకాంత్, లావుడియా తిరుమల్, వేముల ఇంద్రదేవ్, ఎర్రోళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

నర్సంపేట, మే 21, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలు అమ్మితే విత్తన షాపుల యజమానులపై చర్యలు తప్పవని ఏడీఏ, కమీషనర్ ఆఫీసర్ శ్రీదేవి, వినయ్‌కుమార్ అన్నారు. ఆదివారం వ్యవసాయశాఖ తెలంగాణ కమీషనర్ ఆదేశానుసారం రాష్ట్రస్థాయి సీడ్ టాస్క్ ఫోర్స్ బృందం నర్సంపేట మండలంలోని ముగ్ధుంపురం గ్రామంలో గల శ్రీరామవిత్తనోత్పత్తి సంఘం యొక్క ప్రాసెసింగ్ ప్లాంట్‌ను తనిఖీ చేశారు. అదేవిధంగా నర్సంపేటలో వివిధ విత్తన దుఖాణాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పత్తి, మిరప, మొక్కజొన్న విత్తన నిల్వలను స్టాక్ రిజిస్టర్‌లను గోదుమలను పరిశీలించారు. ఈ తనిఖీలో స్థానిక మండల వ్యవసాయ అధికారి, టి.కృష్ణకుమారి పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించాలి

**-ప్రతి కార్యకర్త మనోగతం తెలుసుకోవాలి**
**-ఆత్మీయ సమ్మేళనాలు త్వరగా పూర్తిచేయాలి**
**-ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**

*ములుగు, మే 21, ప్రభాతవార్త :*



క్షేత్ర స్థాయిలోని కార్యకర్తల సమస్యల పరిష్కార కేంద్రాలుగా ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవాలని బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర అనా న్నరు. జడ్పీ కార్యాలయం ఆదివారం తాడ్వాయి మండల ముఖ్య నాయకులతో ఆయన ఆత్మీయ సమ్మేళనాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు గతంలో జరుగడంలో జాప్యం జరిగిందని కావునా అతి త్వరలో నియోజవర్గంలో పూర్తి స్థాయి లో ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేయాలని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాలలో ప్రతి గ్రామశాఖలో కార్యకర్తలను భాగస్వాములు చేయాలని ఆయన పేర్కొన్నారు. సమావేశాలలో కార్యకర్తలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో ములుగు అసెంబ్లీ స్థానం బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. త్వరలో అర్హులైన ప్రతి కార్యకర్తలకు దళిత బందు అదే విధంగా అధిష్టానం వ్యూహ రచన చేస్తుందని కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని అన్నారు. పార్టీ శ్రేయస్సు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసే అర్హులైన ప్రతి కార్యకర్తకు గృహలక్ష్మీ పథకంలో కూడా లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, ములుగు, ఏటూరునాగారం మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ దండుగుల మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలీయాబి, బీరెల్లి సర్పంచ్ గాదె చంద్రం, తాడ్వాయి ఎంపీపీ గొంది వాణిశ్రీ, బండారి చంద్రయ్య, మధుసూదన్ రెడ్డి, దిడ్డి మోహన్ రావు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త:*



బాధిత కుటుంబాలను పరామర్శించిన గోవిందరావుపేట మండల ఎంపీపీ సూడీ శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదివారం బాధిత కుటుంబాలను పరామర్శించడం జరిగింది. వారి కటుంబానికి మనోధైర్యం కల్పించి అన్ని వేళలా బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా చల్వాయి గ్రామానికి చెందిన ములుగు ఆసుపత్రిలో పనిచేస్తున్న మల్యాల శశశంకర్ చనిపోగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కటుంబంలో ఒకిరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన గొర్రెపాటి వెంకటేష్ వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లాకావత్ నరసింహ నాయక్, ఉట్ల పృధ్వీరాజ్, చల్వాయి గ్రామ సర్పంచ్ ఈసం సమ్మయ్య, అధికారి ప్రతినిధి భూరెడ్డి మధుసూదన్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు పూర్ణచందర్, చుక్క గట్టయ్య, ప్రచార కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, సత్తు భద్రయ్య, అజ్మీర సురేష్, గూడూరి శ్రీనివాస్, జి.వెంకటేశ్వర్లు, రేండ్ల సంతోష్, జి.వెంకట్రావు, జి.కనకయ్య, ఏనుగుల సాంబశివరావు, బోడిగె రఘు, కే.విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించేందుకే కొనుగోలు కేంద్రాలు

**-గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్**
**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి**

*వెంకటాపూర్, మే 21, ప్రభాతవార్త :*



రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత వ్ం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లర్లు రైతులను కటింగ్ పేరుతో ఉద్దేశ్యపూర్వకంగానే ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రైస్ మిల్లర్లు తమ పద్ధతి మార్చుకోవాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నిబంధనల మేరకు కొనుగోలు చేయాలని తెలిపారు. మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని వేళల్లో అండగా నిలుస్తూ ఆదుకునేది ఒక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసి ఆదుకుంటామని ఆయన పేరొ న్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున రైతులు, హమాలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందల సుచరిత శ్రీధర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సాదా రమేష్, ఎంపీటీసీ మాజీ జనగాం రవీందర్, ఐకెపి సిబ్బంది, వీవో లీడర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఈదురు గాలికి కూలిపోయిన రైస్ మిల్లు గోదాం

*వెంకటాపూర్, మే 21, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ములుగు జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఆదిత్య ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు గోదాం ఆదివారం కూలిపోయింది. సాయంత్రం వీచిన బలమైన ఈదురు గాలులకు గోదాంకు ఉన్న సైడు కప్పు, పై కప్పు పూర్తిగా కూలిపోయి ధ్వంసమైంది. అందులో నిలువ ఉన్న ధాన్యం బస్తాలు చిందరవందరగా పడిపోయాయి. గోదాం కూలిపోవడంతో సుమారు రూ. 30 లక్షలు విలువ చేసే ఆస్తి నష్టం జరిగినట్లు రైస్ మిల్లు యజమాని పేర్కొన్నారు.

## సందబాబును పరామర్శించిన ఎన్‌హెచ్ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు

*వెంకటాపూర్, మే 21, ప్రభాతవార్త :*

ప్రముఖ రచయిత, సామాజిక ఉద్యమకారులు, సీనియర్ జర్నలిస్టు సంద బాబు తల్లి మరణించగా విషయం తెలుసుకున్న ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య అడవిరంగాపురం గ్రామానికి సోమవారం చేరుకొని పరామర్శించారు. మాతా పితా వెల్ఫేర్ సొసైటీని, ఒంటరి మహిళల పోరాట సమితిని ప్రారంభించి పరుల కొరకు పాటుపడని ఈ పాడు బ్రతుకు ఎందుకు అనే నినాదంతో తన జీవితమంతా సాజిక సేవకే అంకితం చేసిన బాబు ఈ రోజు అనారోగ్యంతో చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. ఆయన పరిస్థితి చూసి చలించిపోయిన భద్రయ్య ఆయనకు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట ఎన్‌హెచ్‌ఆర్సీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఏలకంటి రాజు, ములుగు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్, జిల్లా సంయుక్త కార్యదర్శి అక్కపెల్లి అరవింద్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బొచ్చు రాజేందర్

# ములుగు వార్త

## క్రీడాకారులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసిన సర్పంచ్ కావేరి పద్మ

*కన్నాయిగూడెం ప్రభాతవార్త:*



మండలంలోని ముప్పనపల్లి గ్రామ పంచాయతీలో ఈనెల 17,18,19 తేదీల్లో జరిగిన సీఎం కప్ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీలో సర్పంచ్ పద్మ ఆధ్వర్యంలో గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ఫుట్‌బాల్, వాలీబాల్, ఖో ఖో క్రీడాకారులను జిల్లా ఆటల పోటీలకు పంపడం జరిగిందని అన్నారు. అలాగే సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న క్రీడలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. క్రీడాలు మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత అన్ని రంగాలు అన్ని మతాలు అన్ని కులాలు వృత్తులకు సమా న్యాయం, జరిగేలా చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అబ్బు ప్రవీణ్, బిఆర్ఎస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు మావూరి వెంకన్న, కావెరి బక్కన్న, జనగాం శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*వాజేడు ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మండపాక వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొట్టుకోవడంతో బర్లగూడెం గ్రామానికి చెందిన తల్లడి రవి(38) సంవత్సరాలు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వాజేడు ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం 11 గంటల సమయంలో మృతుడు అతడు ఎటునాగారం మండలంలో చల్పాక గ్రామంలో బంధువుల వివాహమునకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జాతీయ రహదారి 163 మండపాక దగ్గరలో ఇదే సమయంలో వెంకటాపురం నుంచి ఏటూరునాగారం వెళుతూ పల్సర్ బైక్ టీఎస్25సీ1201పై ముగ్గురు వ్యక్తులు అజాగ్రత్తగా అతివేగంగా వస్తు ఎదురుగా వస్తున్న మృతుడి బైక్‌ను ఢీకొనడంతో తల్లడి రవికి తీవ్రమైన తలకు గాయం కావడం వలన ఏటునాగార ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు. మృతిని భార్య తల్లడి ప్రమీల ఫిర్యాదు మేరకు వాజేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్యతోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. రవి మరణంతో బర్లగూడెంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## పాలంపేట-లక్ష్మీదేవిపేట రోడ్డు పనులు ప్రారంభం

*వెంకటాపూర్, మే 21, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట-లక్ష్మీదేవిపేట గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్డు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. గతంలో ప్రారంభించిన పనులను ఏకారణం చేతనో గాని కాంట్రాక్టరు నిలిపివేశారు. సుమారు ఐదు నెలల పాటు పనులు ఆగిపోయాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీనితో అధికారులు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరును కోరగా ఆయన తిరిగి పనులు చేపడుతున్నారు. పాలంపేట గ్రామం నుండి లక్ష్మీదేవిపేట పెద్ద మోరంచ వరకు ప్రొక్లెయిన్‌తో రోడ్డు సైడ్ కటింగ్ చేపడుతున్నారు. కాంట్రాక్టరు వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

జనగామ వార్త

# ధాన్యం కొనుగోలుకేంద్రాలు తనిఖీచేసిన పౌరసరఫరాల శాఖ కమిషనర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పౌరసరఫరాల శాఖ కమిషనర్ వి.అనిల్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని మిత్ర రైస్‌మిల్లును తనిఖీచేశారు. అలాగే పోచన్నపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేస్తామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుంచి తరలించిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకుని ఓపీ ఎమ్మెస్‌లో ఎంట్రీ చేయాలని, ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో సెంటర్లలో రైతుల సౌకర్యార్థం ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకుముందు ఆర్ అండ్ బి గెస్ట్‌హౌస్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌లు కమిషనర్‌కు స్వాగతం పలికారు. జిల్లాలో పకడ్బందీగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా ఈ మాసం చివరి వరకు వంద ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని కమిషనర్ అనిల్‌కుమార్‌కు, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య వివరించారు. ఈ తనిఖీల్లో కమిషనర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారిణి ఎం.రోజారాణి, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, డీటీ శ్రీనివాస్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :

నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ముఖ్యమంత్రి క్రీడాపోటీల ప్రారంభానికి జిల్లా అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించిన నేపథ్యం, జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో నేడు(సోమవారం ) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలు నేడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఈసందర్భంగా కోరారు.

## పర్యావరణ పరిరక్షణపై అవగాహన

జనగామ కల్చరల్, మే21 ప్రభాతవార్త :



వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ జనగామ నగరంలో పలు బస్తీల్లో ప్లాస్టిక్ వలన పర్యావరణ దుష్పరిణామాలను తెలియచేస్తూ జూట్ బ్యాగ్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ధర్మకంచ బస్తీలో జరిగిన అవగాహన కార్యక్రమంలో సేవాసమితి జిల్లా కార్యదర్శి దొంతుల శేఖర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మట్టిలో కలవడానికి దాని మందాన్ని బట్టి 30నుంచి 300సంవత్సరాలు పడుతుందని, ఇది ప్రకృతిపరంగా అనేక దుష్పరిణామాలకు దారితీస్తుందని సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్‌ను తగ్గిస్తూ జ్యూట్ బ్యాగ్‌లను వాడాలని సేవాసమితి ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి జ్యూట్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరిగింది. రాబోయే వర్షాకాలంలో ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని, ప్రకృతిని పరిరక్షించుకోకపోతే ప్రకృతి ప్రకోపానికి గురైతే మానవ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవికి పెళ్లి సత్యనారాయణ, మాసరాజు దుర్గేష్ విజయ్, ఎక్కల దేవి చిదంబరం, అశోక్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

లింగాలఘణపురం, మే21 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండల ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం జర్నలిస్టుల సంక్షేమ నిధికింద ప్రెస్క్లబ్ అధ్యక్షులు బొడ్డు వెంకన్నకు రూ.50వేలు అందచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేస్తానని, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి ఇళ్లస్థలాల కేటాయింపుతోపాటుగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల మంజూరుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో మార్కెటన డైరెక్టర్ ఋషిగంపల ఆంజనేయులు, క్లబ్ ఉపాధ్యక్షులు జానకి రాములు, జనరల్ సెక్రటరీ గిరి రేగు, ట్రెజరర్ కర్రె వీరయ్య, కార్యవర్గ సభ్యులు బొడ్డు రంజిత్, ఇటుకల బాలకృష్ణ, బర్ల శ్రీనివాస్, గాదె కిరణ్‌కుమార్, శాడ పరుశరాములు, గట్టగల్ల రవి, మైదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

జనగామ టౌన్, మే21 ప్రభాతవార్త :



స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని కొమ్మూరి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సేవాదళ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, బచ్చన్నపేట మండల సింగిల్‌విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్దారెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్‌యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆలేటి సిద్ధిరాములు, బొట్ల నర్సింగరావు మాట్లాడుతూ ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ సమసమాజ స్థాపనకోసం చేసిన కృషి ఎప్పటికి మరువలేనిదని కొనియాడారు. కార్యక్రమంలో పారుపల్లి ప్రభాకర్, పెద్దపహాడ్ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, చెన్నోజు విజయలక్ష్మి, పిట్టల సతీష్, జాయమల్లేశ్, కోటనాయక్, గాజె అనిల్, దేవునూరి నారాయన, దాసరి క్రాంతి, బిర్రు సత్యనారాయణ, ఎండి.గౌస్, కడారు ప్రవీణ్, అర్షద్, శ్రీనివాస్, రాజిరెడినడ, నర్సిరెడ్డి, మల్లేశ్, కొండల్‌రెడ్డి, ఇస్మాయిల్, యాదగిరి, శేఖర్, జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు చేయూత అందించడంలో ప్రభుత్వ కృషి


జనగామ టౌన్, మే21 ప్రభాతవార్త :



కులవృత్తులకు చేయూత అందించడంలో ప్రభుత్వం కృషిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కిషోర్‌కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రానికి చెందిన కేసీఆర్ వీరాభిమాని కొత్తపల్లి అభినాష్ జిల్లాకేంద్రంలో ప్రభుత్వం పథకాలతో కూడిన ఫ్లెక్సీలను తాను నిర్వహించే కేసీఆర్ హేర్ సేలూన్‌లో ఏరాపటు చేసిన విషయం తెలిసి అభిమాని పిలుపు మేరకు ఆదివారం ఆయన షాపును తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కిషోర్‌కుమార్‌గౌడ్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవృత్తులకు లక్ష చేయూత విషయంతోపాటు జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకంపై చర్చించారు. కార్యక్రమంలో నాయకులు జిల్లెల్ల గణేష్, యాదగిరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు

రఘునాథపల్లి, మే21 ప్రభాతవార్త :



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మండలకేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా కలిసి వెళ్లి అక్కడున్న రోగులకు, గర్భిణీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా కంప్యూటర్, ఇస్రోవంటి ఆకాశంలోకి ఎగిరే రాకెట్ ప్రయోగశాలను స్థాపించి టెక్నాలజీ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకవచ్చి భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా కంప్యూటర్ యుగానికి భారతదేశంలో పునాదులు వేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజీవ్‌గాంధీ కలలుగన్న వారి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు పేర్ని ఉషరవి, అల్లిబిల్లి కృష్ణ, మేడిపల్లి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీరాజ్, గ్రామపార్టీ అధ్యక్షుడు కడారి రవి, రాసమల్ల యాదగిరి పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిల్పూర్, మే21 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో 2007-08సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పదిహేను సంవత్సరాల తరువాత చిన్ననాటి స్నేహితులంతా ఒక్కచోట కలుసుకుని వారి పాతజ్ఞాపకాలను గుర్తుచేసుకుంటు ఆనందం వ్యక్తంచేశారు. అనంతరం వారికి విద్యను బోధించినటువంటి గురువులను సన్మానం చేసి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు లక్ష్మీ నరసింహస్వామి, లింగారెడినడ, నరసింహస్వామి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్, కొమురయ్య, బాబు, రజిత, విద్యార్థులతోపాటు అటెండర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# పేద గుండె బాధను తీర్చ కదిలిన ఎమ్మెల్యే నరేందర్

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

### అకాల వాన, ఈదురు గాలులకు నిస్సహాయులైన వారికి పరామర్శ

### ధ్వంసమైన ప్రతి ఇంటికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం

### ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో నియోజకవర్గం పరిధిలో చాలా ఇండ్లు ధ్వంసమై పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితిని తెలౌసుకున్న తూర్పు ఎమ్మెల్యే క్షణం ఆలస్యం చేయకుండా హుటాహుటిన 36వ డివిజన్ ఆర్ఎస్ నగర్, జ్యోతిబస్ నగర్ ఇతర కాలనీలలో ధ్వంసమైన ఇండ్లని గాయాలైన ప్రజలను చూసి చెలించి పోయి ఆయనే స్వయంగా కూలిన ప్రతి ఇంటికి వెళ్లి నిస్సహాయులైన వారిని పరామర్శించి మానతవ దృక్పథంతో వారికి తన వ్యక్తిగతంగా సాయం అందించి ఎవ్వరు అధైదర్యపడవద్దని అండగా ఉంటానని ఎమ్మెల్యే నరేందర్ హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి జరిగిన ప్రకృతి వైపరీత్యంలో సుమారు రెండు కోట్ల ఆస్తి నష్టం జరిగిందని ఒక్కొక్కరికి ఇండ్లలోకి వెళితే హృదయం చెలించి పోయిందని చాలా మందికి గాయాలయ్యాయని ఉండడానికి లేకుండా ఇంటిపై కప్పులూ పూర్తిగా ద్వంసమయ్యాయని ఎమెమ్మెల్య ఆవేదన వ్యక్తం చేస్తూ తన వ్యక్తిగతంగా ఇప్పటికి సుమారు 200 వందల మందికి సాయం అందించామని సభ్యత్వం నుండి కూడా సాయం అందేలా చేస్తామని ప్రభుత్వ పథకమైన గృహలక్ష్మి ద్వారా లబ్ధి చేకూర్చే విధంగా చూస్తామని హామి ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, బిఆర్ఎస్ నాయకులు, మర్రి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు రమేష్, అనిల్, తదితరులు ఉన్నారు..





# పద్మశాలీలు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేయాలి

### ఘనంగా పద్మశాలి సహకార పరపత సంఘం 46వ వార్షికోత్సవం

### 23వ మహాసభ అధ్యక్షుడు వద్నాల మల్లయ్య

**వరంగల్ ప్రభాతవార్త మే 21:**

పద్మశాలీలు ఆర్థికంగా మానసికంగా ఎదిగినప్పుడే అన్ని రంగాల్లో రానించ గలరని వరంగల్ నగరంలోని 34వ డివిజన్ పద్మశాలి పరస్పర సహాయక సహకార పరపతి సంఘం 46వ వార్షికోత్సవం, 23వ మహాసభ అధ్యక్షుడు వద్నాల మల్లయ్య అన్నారు. ఆధివారం ఏర్పాటు చేసిన 46 వార్షికోత్సవం 23వ మహాసభను ఆయన అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాగతోవన్యాసం బుధారపు భాస్కర్, వద్నాల మల్లయ్య, మార్కండేయ పతాకానిష్కరణ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరోనాకాలంలో 22వ మహాసభ నిర్వహించలేక పోయామని ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. పరస్పర పరపతి సంఘాలతోనే కులాభందువులను పరస్పరం కలిసే అవకాశం ఉంటుందని అన్నారు. వార్షికోత్సవంలో ప్రధాన కార్యదర్శి మాచర్ల వెంకటేశ్వర్లు. 2020..21.2022..23 కార్యదర్శి నివేదికను హాజరైన వందలాదిమంది సభ్యుల సమక్షంలో కార్యదర్శి నివేదికను ప్రవేశ పెట్టగా సభ్యులందరూ హార్షద్వనాలతో ఆమోదించారు. ఈ సందర్భంగా పరపతి సంఘం సభ్యులు కొన్ని సూచనలు కమిటీ దృష్టికి తీసుకొని రాగా వాటిని తప్పకుండా పరిశీలిస్తామని అధ్యక్షుడు కార్యదర్శి హామీ ఇచ్చారు. అనంతరం 2023..25 సంవత్సరానికి గాను నూతన కమిటీని ఎన్ను కోవడం జరిగింది అధ్యక్షుడిగా వద్నాల మల్లయ్య ఉపాధ్యక్షులుగా శామంతుల బిక్షపతి, బైరుఎర్ర గట్లు, ప్రధాన కార్యదర్శి మాచర్ల వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి దాసి సురేందర్ పాసికంటి రాజేశ్వర్, కోశాధికారి వాషికంటి రనికుమార్ సహాయ కార్యవర్గ సభ్యులు సలహా సంఘం కన్వీనర్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా బుధారపు బాస్కర్, న్యాయవాది దాసరి ప్రేమ్‌సాగర్‌లు వ్యవహరించారు, చిదురాల రాజలింగం వందన సమర్పనం చేశారు.



# బల్దియా నూతన కమీషనర్‌గా షేక్ రిజ్వాన్ బాషా

### శుభాకాంక్షలు తెలిపిన వింగ్ అధికారులు



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ నూతన కమీషనర్‌గా షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ అనిస్ఉర్ రషీద్,, సిఎం హెచ్‌వో డా.రాజేష్, సిహెచ్‌వో శ్రీనివాసరావు, పిఆర్‌వో అయూబ్ అలీ, జాక్ అధ్యక్షులు గౌరీ శంకర్, ఆర్‌వో షాహ్జాదిబేగం, పర్యవేక్షకులు రావుల ఆనంద్, సంతోష్, సిబ్బంది తదితరులు కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విభాగాల వారిగా అధికారులతో పరిచయం చేసుకున్న కమీషనర్ అంనతరం మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసీ పరిధిలో వివిధ పథకాల క్రింద ఆయా విభ్యాగాల ద్వారా కొనసాగుతున్న పెండింగ్‌లో ఉన్న చేపట్టబోయే అభివృద్ధి పనుల అప్డేటెడ్ సమాచారం సంబంధిత విభాగ అధికారుల వద్ద సిద్దంగా ఉండాలని విభాగాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తానని ఈ సందర్భంగా కమీషనర్ తెలిపారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్‌కు అరుదైన గైరవం



**ఎలుకతుర్తి, ప్రభాతవార్త మే 21:**

మండలం కేంద్రములోని సాంఘిక సంక్షేమ సోషల్ వెల్ఫేర్ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఏరోజ పద్మజకు గిన్నిస్ బుక్‌లో స్థానం లభించింది. వివరాలకు వెళ్తే హన్మకొండలో అశోక హోటల్ లో రెండు రోజులు పాటు జరిగిన అసోసియేషన్ హైదరాబాద్ వారి అద్వర్యంలో 12గంటల పాటు నాలుగు భాషల్లో 158పాటలకు డా.రఘు పతిని జయప్రకాష్ ఏరోజు పర్మజలు కలిసి పాడారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్తు కోసం పాటలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపాలు. సంస్థ చైర్మన్ నాగలక్ష్మి డైరెక్టర్ సత్య సాయి బాబా బీసీ సంక్షేమ శాఖ పుష్పలత వారి అధ్వర్యములో నిర్వహించగా ఓరుగల్లు ముద్దుబిడ్డ చంద్రబోస్ పాడిన పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిందని దాన్ని గుర్తించుకొని హనుమకొండ పట్టణంలో ఆస్కార్ అవార్డు ఏర్పాటు చెయ్యడం అనందమని అన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ విప్ వినయ్ భాస్కర్ తో పాటు ప్రముఖులు హాజరవుతారని వారన్నారు గెలుపొందిన ఏర్రోజు పద్మజకు ప్రముకులు సర్టిఫికెట్‌తో పాటు మెడల్ అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ బాబు మూర్తి, కళాకారులు శ్రీధర్ చార్యులు, సాగంటి మంజుల, కవితా లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి, సంగీత తదితరులు అభినందించారు.

# మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి ఉత్సవాలు



**ఐనవోలు ప్రభాతవార్త మే 21:**

ఐనవోలు మండల కేంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్దంతి సందర్బంగా కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘంనంగా ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్టాడుతూ దేశానికి చేసిన సేవలు గుర్తుచేసుకుంటూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించి చట్ట సభల్లో ప్రతినిత్యం కల్పించి, యువతకు ఉపాధి కల్పన కొరకు విప్లవాత్మక మార్పు తీసుకువచ్చి టెక్నాలజీని భారత దేశానికి పరచయం చేసిన గొప్ప మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు రూపిరెడ్డి సాయిరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, మండల అధికారి కొత్తూరి సునీల్, మైనార్టీ సెల్ అద్యక్షులు ఎండీ.రహీమ్ పాషా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇల్లందుల ఏలీషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కూరి బిబు, బోల్లేపల్లి సంపత్, బోమ్మినేని రాకేష్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు మీర్ మహమ్మద్, ఇల్లందుల సారయ్య, గడ్డం సాయిబాబా, గాడుదుల రాములు, రాజరావు వెంకన్న, గ్రామనాయకులు ఆరూరి అశోక్, కొత్తూరు ప్రతాప్ యూత్ నాయకులు ఓర్సు రాజకుమార్ తధితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన బొమ్మ శ్రీరామ్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 21:**

భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవి కుటుంబాన్ని బొమ్మ శ్రీరామ్ ఆదివారం పరామర్శించారు. జడ్పిటిసి వంగ రవి తల్లి తీవ్ర టనారోగ్యంతో బాధపడుతుండంతో బిజెపి నాయకులు మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జడ్పిటిసి కుటుంబాన్ని కలిసి అనారోగ్య కారణాలను యోగక్షేమములు తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కో ఆప్షన్ సభ్యులు కొమురయ్య, నోముల బిక్షపతి, మీసా మహేష్, నోముల బిక్షపతి, అక్కు శ్రీనివాన్ పాల్గొన్నారు.



# కీళ్ల మార్పిడి, తుంటి మార్పిడి సమస్యలపై ఉచిత వైద్య శిభిరం

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 21:**

హసన్‌పర్తి 66వ డివిజన్ యాదవ్ నగర్‌లో శ్రీకర హాస్పిటల్స్ రోబోలిక్స్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు డా.అభిషక్ బర్లీ ఆద్వర్యంలో కీళ్ల మార్పిడి తుంటి మార్పిడి సమస్యల పై ఉచిత వైద్య శిభిరం నిర్యహించారు. ఈ ఉచిత వైద్య శిభిరంను స్థానికులు ప్రజలు వైద్య పరీక్షలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రారంభించగా మారపెల్లి రాంచంద్రా రెడ్డి, బి.పాపిశెట్టి శ్రీధర్, డా.శేఖర్, ఎడ్ల సుధాకర్ తధితరులు పాల్గొన్నారు.



# వేసవి దుక్కులతో "ప్రయోజనాలెన్నో"

**సారవంతం కానున్న నేల**

**భూ పొరల్లో పెరగనున్న తేమ శాతం**

**భూమికోతకు గురికాకుండా అడ్డుకట్ట**

**ముందస్తు ప్రణాళికతో పెరగనున్న పంట దిగుబడి**



*కరకగూడెం,ప్రభాతవార్త:*

రెండు నెలల్లో వానా వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది.రైతాంగం ఇప్పటి నుంచే సాగు సన్నాహాలు చేసుకుంటే మేలు.ముందస్తు ప్రణాళికలతో అధిక దిగుబడులు మంచి లాభాలు పొందే అవకాశం ఉంది.భూసార పరీక్షలు, వేసవి దుక్కులు,చేను చదును,విత్తనాల ఎంపిక,విత్తన శుద్ధి,ఎరువుల వాడకం,పంటకు అనుగునంగా భూమిని సిద్ధం చేయడం తదితర పనులను ఒక ప్రణాళిక ప్రకారం చేపడితే అధిక దిగుబడులు సాదించోచ్చు, వర్షాలు పడేవరకు చూసి పనులను ప్రారంభించుకునే కంటే ముందు చూపుతో సాగుకు సన్నద్ధం చేసుకుంటే ఆశించిన దిగుబడులు పొందవచ్చు,

**ఎండాకాలంలో లోతుగా దున్నాలి :** వానాకాలం సాగుకు నెల రోజులు వేసవి దుక్కులు దున్నకోవాలి కానీ చాలామంది రైతులు పంటకోత అనంతరం పోలాన్ని అలానే వదిలేస్తారు.దీంతో తొలకరి వానలు పడగానే నీరు భూమిలోకి ఇంకి పోకుండా బయటకు వెళుతోంది వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షాలు పడగానే నీరుభూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది.దుక్కులు దున్నడంతో భూమి పై పొరలు కిందికి,కింది పొరలు తిరగ బడి నేల సారవంతంగా మారుతుంది.35నుంచి 40 సెంటీమీటర్ల లోతుగా దుక్కి దున్నడం వల్ల భూమిలో గటిటన పొర పగిలి నేల బాగా గుల్ల బారుతుంది.ఇలా భూమిలో తేమ శాతం పెరిగి భూసారం అభివృద్ధి,పురుగులు,తెగుళ్ల యాజమాన్యం కలుపు మొక్కలు నివారణ వగేరా ప్రయోజనాలు సమకూరుతాయి.వేసవి దుక్కులు దున్నే ముందు పశువుల పెంట,కంపోస్టు ఎరువు,మట్టిని వెదజల్లడం ద్వారా సారవంతమైన పంట దిగుబడితోపాటు తేమ శాతం పెరుగుతోంది.

**సాలుకు అడ్డంగా దున్నటం వలన ప్రయోజనం : .** వేసవి దుక్కులు లోతుగా,వాలుగా,అడ్డంగా దున్నుకోవాలి వాలుకు అడ్డంగా దున్నుకోవడం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది.భూమికూడా ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది.వేసవి దుక్కులు దున్నే ముందు పొలంలో గొర్రెలు,పశువుల మంద తోలండం వల్ల అవి విసర్జించిన వ్యర్తాలు భూమిలోకి చేరి సేంద్రియ ఎరువుగా తయారవుతుంది.పలితంగా భూసారం వృద్ధిలోఓ ఎంతగానో ఉపయోగ పడుతంది.సాదారణంగా రైతుల పంట చేతికందగానే పంటనుంచి వచ్చే ఎండు ఆకులు,చెత్త కాల్చివేయకుండా అవకాశమున్న వారు లోతుగా దుక్కులు దున్నాలి.దీంతో చెత్తచెదారం ఎండు ఆకులు.నేలపొరల్లో కలిసి పోయి ఎరువుగా మారి భూసారం పెరుగుతుంది.పంటకు కావల్సి న పోషక పదార్థాలు పుష్కలంగా లభిస్తాయి.

**చీడపురుగులకు సైతం చెక్ :** వేసవిలో చాలావరకు భూమి ఖాళీగా ఉంటుంది.అలాంటి సమయంలో పంట లను ఆవించే అనేక రకాల పురుగులు పంటకోత దశల్లో వాటి నిద్రావస్థ దశలను నేల ,చెత్త చెదారం,కొయ్య కాడల్లో గడుపుతాయి. తెగుళ్లను కలుగజేసే శిలీంద్రాలు తదితరమైనవి భూమిలోపల ఆశ్రయం పొందుతాయి,వీటి శిలీంద్ర బీజాలు భూమిలోని చీడ పురుగుల కోశాలు, లార్వా, గుడ్లను, పక్షులు, కొంగలు,కాకులు,తిని వాటిని నావనం చేస్తాయి.అదే విధంగా వేసవి దుక్కుల వల్ల భూమి లోపల పొరల్లో ఉన్న శిలీంద్ర బీజాలు మట్టితో పాటు నేలపైకి వస్తాయి.బయట అదిక ఉష్ణోగ్రతలకు అవి చనిపోతాయి.

**మట్టి పిరీక్షలు చేయించండం వలన కలిగే లాభాలు :** మనషిలో వ్యాధి నిర్ధారణకు ఏ విధంగానైతే రక్త,మూత్ర పరీక్షలు అవసరమో పంటలకు కూడా భూసార పరీక్షలు అంతే అవసరం భూసార పరీక్షలకు ముందు మట్టి నమూనాలు సరైన పద్ధతిలో తీసకోవాలి.భూమిలో సారం ఎంత వరకు ఉంది.ఎలాంటి విత్తనాలు,ఎంత మోతాదులో ఎరువులు విడాలి అనేది తెలుసుకోవడానిక భూసార పరీక్షలు కీలకం.ఫలితాల ఆదారంగా పంటలనుత విత్తుకోవాలి.దీంతో భూమిలో సూక్ష్మ,స్థూల పోషకాల లోపాలు,మోతాదు పద్ధతిలో ఎరువుల వాడకం ద్వారా అదనపు ఖర్చులు తగ్గించుకునే వీలుంది.భూమిలో భాస్వరం వినియోగాన్ని బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలి.ఇసుక నేలలు,బంకమట్టి నేలలు తధితర నేలలకు అనుగునంగా పంట విత్తుకోవడంతో ఆశించిన దిగుబడులు పొందచ్చు.

**రైతులు వేసవిలోనే దుక్కులు దున్నుకోవాలి.**
**వ్యవసాయ శాఖ అధికారి చటర్జి**

వేసవిలో దుక్కులను లోతుగా దున్నకోవడం వల్ల రైతులకు వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి.ఎండాకాలంలో సేంద్రియ ఎరువులను పోలాల్లో జల్లితే పంటల దిగుబడి బాగా వస్తుంది.సాగులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలి.

# ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

**- నేను మొదలు పెట్టిన పనిని తామే చేశామని చెప్పడం హాస్యాస్పదం**

**- జెండా లేకుండా ఎజెండాతో ఆత్మీయ సమ్మేళనం**

**- నా హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి చెందింది...**

**- నేను మాటలతో కాదు... చేతలతో చేసి చూపించాను...**

**- ప్రజలకు ఏది అవసరమో ఆ పనులే చేయించాను..**

**- దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మార్పు కోరుకుంటున్న ప్రజలు...**

**- కొత్తగూడెం నుంచి నేనే పోటీ చేస్తా... ఇది ఫిక్స్**

**- కొత్తగూడెం నుంచి 150 క్వార్లతో భారీ ర్యాలీగా కదిలిన అభిమానులు**

**- దమ్మపేటలో జలగం ఆత్మీయ సమ్మేళనం సక్సెస్**



*కొత్తగూడెం, మే 21 - ప్రభాతవార్త:*

దేశ రాజకీయాలతో పాటు అన్ని చోట్ల ప్రజలు కొత్త మార్పులు కోరుకుంటున్నారు... తమ అవసరాలను తీర్చే ప్రజా ప్రతినిధిని ఎన్నుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు దమ్మపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం సక్సెస్ అయింది. నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, అభిమానులు, తాజా, మాజీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. తొలిసారిగా జలగం ఆత్మీయ సమ్మేళనానికి 150 కార్లతో కొత్తగూడెం నరుంచి భారీగా కార్ల కాన్వాయ్ నిర్వహించారు. గతంలో ఎప్పుడూ తన మీటింగ్‌లు, సభలు, సమావేశాలకు కాన్వాయ్ అంటేనే ఇష్టపడిన జలగం తొలిసారిగా తన రూట్ మార్చినట్లుగా తెలుస్తోంది. కొత్తగూడెం నుంచి తానే పోటీ చేస్తానని, ఇది ఫిక్స్ అని అన్నారు. నేను మాటలతో కాదు చేతలతో చేసి చూపించానని, ప్రజలకు ఏది అవసరమో ఆ పనులు చేయించానని, అనవసరంగా ప్రభుత్వ సొమ్మును వృధా చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ, అనంతరం విలేఖరులతో ఆయన పలు విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లో ఎవరు వస్తారు అనేది కాలమే నిర్ణయిస్తుంది. మన ప్రాంతంలో మిగతా ప్రాంతాలకన్నా అభివృద్ధి ఎలా జరుగుతుంది. గుర్తింపు ఎలా ఉంది. మనం ముందుకెళ్తున్నామా లేదా, రానున్న రోజుల్లో మనం ఏం చేయనున్నాం అనే విషయాలను ఎవరికి వారు ప్రశ్నించుకుంటే సరైన నాయకత్వం కుర్చీ ఎక్కుతుందని, అలా కాకుండా అభిమానంతో, లేక ప్రలోభాలకు గురై ఓట్లు వేస్తే ప్రజలే నష్టపోతారని అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన ప్రతిపాదన, కిన్నెరసాని నీరు నిరంతరాయంగా, ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు చేరేందుకు చేసిన ప్లాన్‌ను ఇప్పుడే మేమేం చేశామని తాజా ఎమ్మెల్యే చెప్తున్నారని, ఇది విన్నప్పుడు తనకు నవ్వేసిందని అన్నారు. నేను ఉన్నప్పుడు చెప్పిన విధానమే ఇప్పుడు అమలు చేస్తున్నారని, వారు కొత్తగా ఏమీ ఆలోచించుకోలేదని, అలాంటి ఆలోచనలు వారికి రావని అన్నారు. నా రూట్ ఎప్పుడూ సెపరేట్‌గానే ఉంటుందని, అసలు నేను ఇతరుల గురించి కామెంట్ చేయను. నేనేం చేస్తానో... ఏం చేస్తున్నానో అదే చెప్తాను. ఇతరులను తప్పుచేసి చూపించడం... వారు అది చేయలేదు... ఇది చేయలేదని చెప్పడం కంటే నేనేం చేశాను.. ఏం చేస్తాను, నా వల్ల ప్రజలకు ఎలాంటి మేలలు కలుగుతాయో చెప్తే సరిపోతుంది కదా... దీనికోసం గతంలో ఉన్న నాయకులు అది చేయలేదు... ఇది చేయలేదని చెప్పడం సరికాదన్నారు. ఇది నా విధానం అస్సలే కాదన్నారు. ఎప్పుడూ ప్రజలతో ఉండటం అంటూ... కార్యకర్తలు ఎటెళ్తున్నారు... నా వెంట ఎందుకు రావడం లేదు... ఎప్పుడూ వందల మంది చుట్టూ ఉండాలి... వారు నన్ను వదిలి ఎటూ పోవొద్దు... అలా పోతే ఫోన్‌లో బెదిరించడం ఇదంతా నాకు తగదని, అలాంటి వారు ఇప్పుడు పరిపాలిస్తున్నారని... ఇలా చేస్తేనే ప్రజలకు అందుబాటులో ఉన్నట్లా అని ప్రశ్నించారు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నామని చెప్తే వెంటనే వారికి అందుబాటులో ఉంటాను. అనవసరమైన విషయాలను నేను పట్టించుకోనని అన్నారు. సరైన నాయకుడిని ఎన్నుకునే ఆయుధం ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రజల ఇబ్బందులను దూరం చేసే వారిని ఎన్నుకుంటే మంచిదని హితవు పలికారు. అసలు అజెండా అనేది పనిచేయని వాడిని అడగాలి... కానీ పనిచేసి చూపించే వాడిని అడగవద్దు... నా కార్యాచరణ నేను చేసే అభివృద్ధిని చూస్తేనే అర్ధమవుతోందని అన్నారు. కాంపిటేషన్ బాగుందని అనుకుంటే ఎలా రన్నింగ్ రేస్‌లో టిక్కెట్ తీసుకున్నామంటే సరిపోదు కాదు... గెలిచేది ఒక్కరే... సరైన నాయకత్వం, ఎవరి ద్వారా అభివృద్ధి జరుగుతుందో ప్రజలకు బాగా తెలుసు. మన అవసరాలను తీర్చే ప్రజా ప్రతినిధిని ఎన్నుకోకపోతే ప్రజలు చాలా ఇబ్బందులు పడతారు. దేశ వ్యాప్తంగా ప్రజలు భిన్నంగా ఆలోచిస్తున్నారు. వచ్చేరోజుల్లో తేడా అనేది మీకు తెలుస్తుంది. ప్రజలు కొత్త మార్పును కోరుకుంటున్నారు. పదవుల కోసం పాకులాడే వాళ్లం కాదు. పదవులున్నా పనిచేయని వాళ్ల చాలా మంది ఉన్నారు. మాకు పదవులు కాదు అభివృద్ధి ముఖ్యం. ప్రజలకు మరింత మేలు చేసే నాయకుడే రావాలని, ఇన్నాళ్ల ప్రజలు అనుభవించిన కష్టాలు, బాధలు ఇక చాలని, ఇకనైనా సరైన నాయకుడు ఎవరో గుర్తించి వారిని గెలిపించుకుంటే నియోజకవర్గంతో పాటు ప్రజలు కూడా బాగుపడతారని అన్నారు. జలగం ఆత్మీయ సమ్మేళనంతో ఆయన అనుచరులు, అభిమానుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.



పాలకుర్తి వార్త

# డాక్టరేట్ అందుకున్న చేపూరి వినోద్



స్టేషన్‌ఘన్‌పూర్, మే21 ప్రభాతవార్త : మండలంలోని చాగల్లు గ్రామానికిచెందిన టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్‌కు అంతర్జాతీయ హెచ్‌ఎస్‌సీ యూనివర్శిటీ నాటా అప్లికేటెడ్ విత్ యుఎస్‌ఎకు సంబంధించిన సంస్థ అతను చేస్తున్న సేవలను గుర్తించి హెచ్‌ఎస్‌సి బిషప్ డా.ఆనంద్‌కుమార్, డా.జి.సామ్యుల్‌జానన, డా.ప్రేమానందం, ఆర్చ్ బిషప్ ఎంఎస్‌దయానంద్ ఆధ్వర్యంలో ఇన్ సోషల్ సర్వీసెస్ డాక్టరేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం వినోద్ మాట్లాడుతూ తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో పాలుపంచుకుంటు కరోనా టైంలో తనవంతు ప్రజలకు సేవలు చేయడం జరిగిందన్నారు. రైతుల సమస్యలు ప్రజాసమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంకోసం పాటుపడుతు సోషల్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన సమస్యలపట్ల స్పందిస్తూ వాటి పరిష్కారానికి కృషిచేస్తున్న తనను కొన్ని సంవత్సరాలుగా హెచ్‌ఎస్‌సీ వారు గమనించి తనను పిలిచి డాక్టరేట్ ప్రధానం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ డాక్టరేట్ రావడంతో మరిన్ని బాధ్యతలు పెరిగాయని, సమాజసేవలో తాను ముందు వరుసలో ఉంటానని తెలిపారు. డాక్టరేట్ ఇచ్చిన హెచ్‌ఎస్‌సీ యూనివర్శిటీ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి అండగా ఉంటే మున్ముందు ప్రజాసంక్షేమంలో నియోజకవర్గాన్ని ముందుండేలా చేస్తానని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తరుపున తనను ఎమ్మెల్యేనయగా గెలిపిస్తే విద్య, వైద్యం, ఉద్యోగం ఆర్థిక సంబంధమైనటువంటి విషయాలపట్ల ప్రజల ముందుకు వసేత్తున్న తనను ప్రజలు ఆశీర్వదించాలని వినోద్ కోరారు. తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం



పాలకుర్తి, మే21 ప్రభాతవార్త : స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అన్నారు. రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా మండలకేంద్రంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు గ్రామంలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని నవశకంలోకి నడిపించిన గొప్ప నాయకుడని ఈదేశ యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ హయాంలోని దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, కులాలకు, మతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ దేశ ప్రజలను కులాలు, మతాలుగా విడగొడుతూ చిచ్చుపెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడాపెట్టుబడి దారులకు అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, సర్పంచ్‌లు గిరగాని హేమలత జలగం నాగభూషణం, పుల్లయ్య, నాయకులు ప్రభాకర్, రాజు, శ్రీనివాస్, పెంటయ్య, ఆదినారాయణ, భాస్కర్, మహేందర్‌రెడ్డి, చంద్రయ్య, దేవేందర్, సుధాకర్, అనిల్, పరుశరాములు, సంపత్, భిక్షపతి, రామస్వామి, సంజీవ, కొమురయ్య, రమేష్, శ్రీను, ఎల్లయ్య, శ్రీకాంత్, అశోక్, రవి, బాబు, హతీరామ్ పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర జ్యోతి



చిట్యాల, మే 21, ప్రభాతవార్త మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మృతులు మ్యాదరి రాజయ్య, ఎరువ ఆగమ్మ కుటుంబ సభ్యులను వరంగల్ జడ్పీ ఛైర్‌పర్సన్, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదివారం పరామర్శించారు. రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందగా, ఆగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం వేర్వేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట సర్పంచ్ కర్రె మంజుల-అశోక్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు దామర రాజు, సుధాకర్, మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఖమ్మం నగరంలో 27న నిరుద్యోగ మార్చ్‌కు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ రాక

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మాట్లాడుతూ.. టిఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీ విషయంలో ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య వైఖరికి లక్షలాదిమంది నిరుద్యోగులు అనేక ఇబ్బందులు గురి అవుతూ ఆస్తులు అమ్ముకొని బంగారం అమ్ముకొని హైదరాబాద్‌లో కోచింగ్ తీసుకొని ఎగ్జామ్ రాస్తే ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ప్రశ్నాపత్రాలు లీకేజీ వలన నిరుద్యోగులు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారికి ఉచిత కోచింగ్‌తో పాటు ఉచిత వసతి, ఉచిత భోజనం ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం చేయాలని అదేవిధంగా ఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ మంత్రి పదవికి రాజీనామా చేయాలని అదేవిధంగా టిఎస్‌పీఎస్‌సీ లీకేజీ వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 27వ తారీకు శనివారం రోజు ఖమ్మంలో జడ్పీ సెంటర్ నుండి పాత బస్టాండళ్ సెంటర్ వరకు సాయంత్రం 5 గంటలకు నిరుద్యోగ మార్చి ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు జాతీయ నాయకులు పాల్గొంటున్నారు. కావున ఖమ్మం, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంబంధించినటువంటి నిరుద్యోగులు, ప్రజలు అందరు కూడా ఈ యొక్క నిరుద్యోగ మిలీనియం మార్చ్‌లో పాల్గొనాలని మనవి, బీజేపీ జిల్లా నాయకులు మంద సరస్వతి, కుమిలి శ్రీనివాస్, తదితరులున్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో పోటీ పరీక్ష ప్రశాంతం

ఎడ్యుకేషన్ కేయూ, మే21 ప్రభాతవార్త :



రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా కోచింగ్ ఇచ్చే విద్యార్థులకు గాను అర్హత పరీక్షను ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. ఈ పరీక్షకు 422మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 261మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని రాష్ట్ర ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకులు ఆచార్య ఎర్రగట్టు స్వామి తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఐదునెలల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఆర్ ఆర్‌బి, స్టాఫ్ సెక్షన్ కమిసన్, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు ఉచితంగా బాలురులకు, బాలికలకు వేర్వేరుగా హాస్టల్‌లో వసతి కల్పించి ఉచితంగా వరంగల్‌లోనే కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆచార్య ఎర్రగట్టు స్వామి తెలిపారు. విద్యార్థులకు రూ.2500విలువ గల స్టడీ మెటీరియల్‌ను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణ విధానాన్ని పరిశీలించిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య, ఏఎస్‌డబ్ల్యుఓ కె.రాజమౌళి, అహ్మద్ అమీన్ పరీక్షలను పరిశీలించారు.

## నేటి నుంచి ఆర్ట్స్ కళాశాలకు ఎండాకాలం సెలవులు

ఎడ్యుకేషన్ కేయూ, మే21 ప్రభాతవార్త : హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలకు మే 22నుంచి జూన్ 11వరకు ఎండాకాలం సెలవులను ఇచ్చినట్లు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య తెలిపారు. జూన్ 12నుంచి 2023-24 విద్యాసంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 29నుంచి బీఏ బీకాం బీఎస్సీ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ పరీక్షలు నిర్వహించబడుతాయని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు టైం టేబుల్ ఆన్‌లైన్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే21 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో 1335మంది పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేసేవిధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆదివారం ఖమ్మం పట్టణంలో భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందచేశారు. సీపీఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియచేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తిచేశారు. దానికి స్పందిస్తూ సాంబశివరావు సీపీఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ రాస్తానని అదేవిధంగా అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు సంపూర్ణమద్దతు సీపీఐ పార్టీ ఇస్తుందని తెలిపారు. తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్, కాంట్రాక్టు టీచర్ జేఏసీ కన్వీనర్ కేయూ అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డా.కె.నరసింహారావు, డా.టి.గోపి, డా.ఎం.శ్యాంబాబు, పి.కోటి, తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జీవించే స్వేచ్ఛను హరిస్తున్న ఫారెస్ట్ అధికారులు

## గుడిసెలను ధ్వంసం చేయటం పట్ల ఖండన

*భూపాలపల్లి, మే21, ప్రభాతవార్త*



మండలంలోని దూదేకులపల్లి సమీపంలో వెన్నెలమడుగు వద్ద ఆదివాసులు వేసుకున్న గుడిసెలను కూల్చి ధ్వంసం చేయటం ఫారెస్ట్ అధికారులు జీవించే స్వేచ్ఛను హరిస్తున్నారని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు.

# ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గోన్న ఎంఎల్ఏ

*భూపాలపల్లి, మే21, ప్రభాతవార్త*



భూపాలపల్లి ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటివల ఎన్నిక కాగా ఆదివారం ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమంను నిర్వహించారు. పట్టణంలోని అసోసియేషన్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ఎన్నికైన ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు బానోత్ బాల్‌చంద్‌నాయక్, ఉపాద్యక్షులు సబావత్ వెంకట్రాం, ప్రధాన కార్యదర్శి బిల్ల అశోక్‌రెడ్డి, కార్యదర్శి గండి చిరంజీవి, కోశాధికారి బేతి రమేష్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కో ఆప్షన్ మెంబర్ ఇర్ఫానీ, అసోసియేషన్ నాయకులు నూకల నర్సింహారెడ్డి, మేనం రాజేందర్, రాంరెడ్డి, రోడ్డ రవీందర్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

*అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.*

భారతదేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మొండికుంటలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.రాజీవ్‌గాంధీ అమర్ హై అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.రాజీవ్ హయాంలోనే దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం అభివృద్ధికి కృషిచేశారని,అభివృద్ధిచెందిన దేశాల సరసన భారత్‌ను నిలిపేందుకు కృషి చేశారని గుర్తుచేశారు.బట్టా విజయ్‌గాంధీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి కృషిచేస్తున్న రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,మల్లెలమడుగు ఎంపీటీసీ బేతం రామకృష్ణ,బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,నాయకులు కొండాబత్తుల ఉపేందర్, గుత్తికొండ పాములు,తూము వీరరాఘవులు,బచ్చు వెంకటరమణ,మచ్చా నర్సింహారావు, బొల్లినేని సురేష్,నల్లపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హడావిడిగా ప్రారంభించారు

## అవగాహన కార్యక్రమం

## గాలికొదిలేశారు

*మణుగూరు రూరల్, మే 21 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ సెంటర్‌లో మున్సిపాలిటీ అధికారులు,మెప్మా సిబ్బంది శనివారం మేరీలైఫ్-మేరా స్వచ్‌షెహర్ క్యాంపేయిన్ (ఆర్ఆర్ఆర్) వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమం,సెంటర్ అట్టహాసంగా



టెంట్ వేసి మారీ ప్రారంభించారు.( మీ ఇంటిలో నిరుపయోగ- ఇతరులకు ఉపయోగపడు వస్తువుల సేకరణ కేంద్రం) ఇళ్ లోని డ్రైవెస్ట్ అనగా పాత పుస్తకాలు,ప్లాస్టిక్ సామాన్లు అదేవిధంగా ఇతర డ్రై వస్తువులను తెచ్చి ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో ఇచ్చేలా వార్డు ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ అడి మ్రనిస్ట్రేషన్,జిల్లా కలెక్టర్ ఆదేశాల




మేరకు 10రోజుల పాటు జరగాల్సిన ఈ అవగాహన కార య్రక్రమం అధికారులు,సిబ్బంది కొంతసేపు హడావిడి చేసి ఫోటోలకు ఫోజులిచ్చి మామా అనిపించారు. మొదటి రోజు శనివారం సాయంత్రం 6 గంటలు కావస్తున్న ఒక్క అధికారి, సిబ్బంది కూడా అవగాహన టెంట్ వద్ద కనిపించక పోవడం గమనార్హం. అదే ప్రదేశంలో ఆటో వాలాలు ఆటోలను నిలువుకున్నారు. టెంట్‌లో ఆర్ఆర్ఆర్ అవగాహన సెంటర్ అనే బ్యానర్ సైతం లేకుండా ఉదయమే తీసుకొని వెళ్లిపోయారంటే అధికారుల చిత్తశుద్ధి ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయమై ప్రభాతవార్త :- మెప్మా సిబ్బందిని వివరణ కోరగా...వార్డులలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాము. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రం నామ్‌కే వాస్తే (చూపించడానికి మాత్రమే) అని చెప్పడం విశేషం. రెండవ రోజు ఆదివారం కావడంతో ఆర్ఆర్ఆర్ కేంద్రంలో అధికారులు,సిబ్బంది ఎవరుప హాజరు కాలేదు.

# పొంచి ఉన్న పెనుప్రమాదం

## -కోతకు గురైన వాగు

## -తక్షణమే మరమ్మత్తులు

## చేపట్టకపోతే ఆస్తి,ప్రాణనష్టం

*మణుగూరు రూరల్, మే 21 ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలోని ప్రధాన రహాదారి స్టేట్ బ్యాంక్‌కు ఆనుకొని ప్రవహిస్తున్న వాగు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. కుంకుడుచెట్ల గుంపు,పైలెట్ కాలనీ



ఎక్స్‌లెంట్ స్కూల్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి సమీపంలో వాగు కోతకు గురైంది. అభివృద్ధి పనుల్లో భాగంగా మణుగూరు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది వాగులో పూడికతీత పనులు ఆ ప్రాంతంలోని బ్రిడ్జి వరకు పనులు చేసి వదిలేశారు. కానీ వాగు కోతకు గురైన ప్రాంతాన్ని పట్టీంచుకోలేదని స్థానిక



రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆలస్యమయ్యే కొద్ది మరింత వాగు కోతకు గురైయ్యే అవకాశాలు ఉన్నాయని..వరదలు సంభవించి వాగు కట్ట ఏ రాత్రి వేళలో కోతకు గురైతే (తెగిపోతే) సుందరయ్యనగర్,సినిమాహల్ సెంటర్ ప్రాంతాలు నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడ జరగవచ్చునన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించాలని కుంకుడు చెట్ల గుంపు రైతులు,స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ కుమారుడిని పరామర్శించిన పొంగులేటి

*అశ్వాపురం,మే21,ప్రభాతవార్త.*

మొండికుంటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ తూము సత్యనారాయణ కుమారుడు రితీశ్ నివాస్‌కు ప్రమాదవశాత్తు కాలువిరిగి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం వారి ఇంటికివెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి తదితరులున్నారు.



# పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మే 21:*




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో పర్యావరణహిత జీవనశైలిపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండి తమ జీవనశైలి మార్చుకోవాలని సూచించారు. తొలుత ఏరియా పర్యావరణ అధికారి జె.శ్రీనివాసరావు, మిషన్ లైఫ్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ప్రాజెక్టు ఆఫీసర్లు జి.నాగేశ్వరరావు, శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీయర్ నర్సిరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# రాజీవ్ సేవలు మరువలేనివి



*మహబూబాబాద్, మే21, ప్రభాతవార్త*

దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివని ఆల్ ఇండియా కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్, టిపిసిసి సీనియర్‌అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ 1944ఆగస్టు 20న బోంబెలో జన్మించారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆయనకు కేవలం 3సంవత్సరాలు మాత్రమే అన్నారు. అప్పుడు ఆయన తల్లిదండ్రులు లక్నో నుండి ఢిల్లీకి మకాం మార్చారని తండ్రి ఫిరోజ్‌గాంధీ పార్లమెంటు సభ్యుడయ్యారన్నారు. నిర్భయంగా కష్టపడి పనిచేసే పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకున్నాడన్నారు. రాజకీయాలను జీవిత వ్యాపకంగా మలచుకోవాలని ఆయన ఎప్పుడు అనుకోలేదని ఆసక్తి కూడా చూపలేదన్నారు. అయితే సంగీతాన్ని ఇష్టపడేవారు. వెస్ట్రన్, హిందూస్థాని శాస్త్రీయ సంగీతంతోపాటు ఆధునిక సంగీతాన్ని కూడా ఇష్టపడేవారన్నారు. రాజీవ్ ఆసక్తి కనబరిచే ఇతర అంశాల్లో ఫొటోగ్రఫి, అమెచ్యూర్ రేడియో ముఖ్యమైనవన్నారు. రాజీవ్‌గాంధీ భారతదేశాన్ని నవశకంలోకి నడిపించిన గొప్పనాయకుడన్నారు. ఈ దేశ యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ హాయంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందని కులాలకు, మతాలకు అతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలను కులమాతాల పేరుతో చిచ్చుపెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా మోడీ పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. అందుకే ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి అక్కడి ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పారని అన్నారు. అనేక త్యాగాలతో సాదించుకున్న తెలంగాన రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి, విద్యార్థి నిరుద్యోగుల కలల్ని నిర్వీర్యం చేస్తున్న సిఎం కేసీఆర్ ప్రభుత్వానికి కూడా బుద్ధి చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌నాయక్, వెంకటేవ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటస్వామి, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, రవినాయక్, శంకర్, ఐలయ్య, అశోక్‌గౌడ్, భీమానాయక్, మోహన్‌రావు, పట్టణ అధ్యక్షుడు పోతురాజు, వార్డు కౌన్సిలర్‌లు భూక్య శ్రీను, భూక్యరవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంకోసం రాజీవ్ కుటుంబం త్యాగం



*మహబూబాబాద్ రూరల్, మే21, ప్రభాతవార్త*

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ ఎంతో అభివృద్ధి చేయడంలో కీలకభూమిక పోషిచిందని అందులో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ కుటుంబం ఎంతో త్యాగం చేశారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రెడ్యాల గ్రామంలో రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ ఉగ్రవాదుల దాడుల్లో మరణించారని పండింట్ జవహర్‌లాల్ నెహ్రు నుండి ఇందిరాగాంధీ తర్వాత దేశానికి ఆయన చేసిన కొన్ని సంస్కరణలు ఇప్పుడు ఎంతో ఉపయోగపడుతున్నాయని గుర్తుచేశారు. అందులో ప్రాజెక్టులు జాతీయం, విద్యావిధానం, సమగ్రమార్పు, టెలికం రంగాన్ని బలోపేతం చేయడం జరిగిందన్నారు. అందుకే దేశాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచన చేసి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, జిల్లా ఉపాధ్యక్షులు ఎదేళ్ల యాదవరెడ్డి, నాయకులు కత్తిస్వామి, బైరు అశోక్‌గౌడ్, నర్సింగ్ శ్రీనివాస్, గొల్లపల్లి ప్రభాకర్, గంజి గోవర్ధన్, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ కాంగ్రెస్ నాయకులకు ఆహ్వానం



*మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రతినిధి,*

జిల్లాలో ఇతర పార్టీలకు వెల్లిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, అభిమానులు తిరిగి పార్టీలోకి రావాలని మాజి కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ ఆహ్వానించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో నిధులు, నీళ్ల, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పాలనలో సంబ్బండ వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువతకు ఉద్యోగాలు రాక, రైతులు పండించిన పంటలను కొనేనాదుడు లేక, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు రాక ధరణి పేరిట భూదందాలు చేస్తూ కేసీఆర్ కుటుంబానికి పదవులు కట్టబెట్టుకొని రాచరిక పాలన చేస్తూ ప్రజలను పీడిస్తున్నాడని కేసీఆర్ పాలనను అంతమొందించాలని కోట్లాడుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్కాజ్‌గిరి ఎంపి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్‌పార్టీతో కలసిరావాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్‌పరిధిలోని అవినీతిని, భూకబ్జాల కమీషన్ దందాలు ప్రశ్నించి కేసీఆర్‌ను, ఆయన బానిసలను మట్టికరిపించేందుకు అధికార పార్టీ బిఆర్ఎస్, బిజెపి పార్టీలలో చేరిన కాంగ్రెస్ నాయకులు తిరిగి సొంతగూడు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని, వచ్చిన వారికి సరైన గౌరవం కల్పిస్తామని, పార్టీ గెలుపుకు అందరి సహకారం కావాలని అన్నారు.

## పేదల గుడిసెలను కూల్చిన అధికారులు



*మహబూబాబాద్, మే21, ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలో నూతన కలెక్టరేట్ భవన సమీపంలోని ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను ఆదివారం అధికారులు తొలగించారు. దీంతో అక్కడి వాతావరణం ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీసింది. పోలీస్‌బలగాలు, మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది మోహరించి జెసిబి సహాయంతో కూల్చివేశారు. దీంతో మహిళలందరు జెసిబికి అడ్డంగా తిరిగడంతో సిబ్బంది వారిని తొలగించి పేదలు వేసుకున్న గుడిసెలను పూర్తిగా నెలమట్టం చేశారు. మహబూబాబాద్ జిల్లాలో వేల ఏకరాల ప్రభుత్వ భూమిని అధికారపార్టీ, ఇతర పార్టీ నాయకులు కబ్జాచేస్తే చూసిచూడనట్టు వ్యవహరించిన అధికారులు మాత్రం పేదలు తలదాచుకోవడం కోసం మురెడు స్థలంలో గుడిసెలు వేసుకుంటే వారు వేసుకున్న గుడిసెలను నిర్ధాక్షణంగా తొలిగించడం ఏంటని గుడిసెవాసులు వాపోతున్నారు. నిరుపేదలైన వారు అప్పుచేసి వేసుకున్న గుడిసెలను ఇలా తొలగించడంతో తమకు దిక్కులేకుండా పోయిందని కన్నీరుమున్నీరు అవుతున్నారు. అధికారులను బ్రతిమిలాడిన కనికరం చూపకుండా, చిన్నపిల్లలు, వృద్దులు, వికలాంగులు ఉన్నా పట్టించుకోకుండా ఇలా చేయడం బాధాకరంగా ఉందన్నారు. గుడిసెలు తొలగించిన తర్వాత ఎర్రటి ఎండలో ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని ఇదేనా బంగారు తెలంగాణ అని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవచూపి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

## ఐకేపి, వివోఏల సమస్యలు పరిష్కరించాలి



*బయ్యారం, మే21, ప్రభాతవార్త*

గత 35రోజులుగా ఐకేపి వివోఏలు సమస్యల పరిష్కారానికై బయ్యారం మండలకేంద్రంలో నిరవదిక సమ్మె చేస్తుండగా ఆదివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ వారికి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే బంగారు తెలంగాణ చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈరోజు ఏడ్చే తెలంగాణ చేశాడని ఎద్దేవా చేశాడు. ఎర్రటిఎండలో సమ్మె చేస్తున్న మహిళలను పట్టించుకొని సిఎం ఉంటే ఎంటి లేకుంటే ఎంటి అని ధ్వజమెత్తారు. అర్హులైన వివోఏలను సిసిలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి కనీస వెతనంగా రూ.26వేలు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బతుకులు మారుతాయన్నారు. ఎల్లప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మాజి జెడ్పిటిసి సభ్యులు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బయ్యారం మండల నాయకులు సీతారాంరెడ్డి, భీమానాయక్, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపిన బెల్లయ్యనాయక్

*మహబూబాబాద్ నెహ్రుసెంటర్, మే21, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలోని బిసికాలనీకి చెందిన కర్నావత్ వెంకన్న దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఆల్‌ఇండియా కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి డాక్టర్ బెల్లయ్యనాయక్, ప్రొఫెసర్ సుజాత ఆదివారం శాలువాతో సత్కరించారు. పెళ్లిరోజు సందర్బంగా నా చిన్ననాటి మిత్రున్ని కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పెళ్లిరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

*మహబూబాబాద్ రూరల్, మే21, ప్రభాతవార్త*

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని మల్యాల గ్రామ శివారు రేగడితండ గ్రామపంచాయతీలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. రేగడితండాకు చెందిన ఇస్లావత్ సురేష్(25) అనే వ్యక్తి సుమారు 7సంవత్సరాల క్రితం వివాహం కాగా సంతానం కలుగకపోవడం ఇటీవల తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్లి మొక్కులు తీర్చుకొని వచ్చారని ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున తన ఇంటిలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఈ సంఘటనపై మృతుని తండ్రి మాలు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్సై రామునాయక్ తెలిపారు.

## కుక్కల స్వైర విహారంతో బెంబేలెత్తుతున్న గ్రామస్థులు

*మరిపెడ, మే21, ప్రభాతవార్త*

మండలంలోని ఆనేపురం శివారు వెంకట్యతండా, మేగ్యతండాలలో ఆదివారం పిచ్చికుక్కలు స్వైరవిహారం చేసి 15మందిపై దాడి చేశాయి. అందులో చిన్నపిల్లలు ఎక్కువగా ఉన్నారు. కుక్కలు రోడ్లపై స్వైరవిహారం చేస్తూ కనిపించిన వారిని కనిపించినట్టు గాయపరిచాయి. వెంకట్యతండా సర్పంచ్ సూరానాయక్ యువకులు, గ్రామస్థులు కలసి దాడికి పాల్పడ్డ కుక్కలను చంపేశారు. కుక్కకాటుకు గురైన వారందరు మరిపెడ పిహెచ సిలో వ్యాక్సిన్ వేసుకున్నారు. ఎండలు ముదరడంతో గ్రామాలలో వీది కుక్కలు పిచ్చిగా ప్రవర్తిస్తూ కనిపించిన వారిని కరుస్తున్నాయని చిన్నపిల్లలు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కోరారు.

# పెద్దముప్పారాన్ని దత్తత తీసుకున్న కేసీఆర్

### ఎంపి మాలోతు కవిత

దంతాలపల్లి, మే21, ప్రభాతవార్త



మహబూబాబాద్ జిల్లాలో అతిపెద్ద గ్రామ పంచాయతీ అయిన దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామ అభివృద్ధి పనులపై కేసీఆర్ దత్తత తీసుకున్నారని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత తెలిపారు. ఆదివారం ఆమె గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా కృషిచేస్తున్న సిఎం కేసీఆర్ దంతాలపల్లి మండలంలో దాదాపు 53కోట్లతో పలు రోడ్లకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో పలు గ్రామీణ ప్రాంతాలతోపాటు గిరిజన తండాల్లో రోడ్ల సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత సిఎం కేసీఆర్దే అన్నారు. రైతులకు రైతుబంధుతోపాటు ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మి, వృద్దులు, వికలాంగులకు పెన్షన్లు అందిసు_న్నారన్నారు. బిసి కులాలైన రజకులు, నాయిబ్రహ్మణులకు సొసైటిల ద్వారా బ్యాంకులతో సంబందం లేకుండా రుణాలు మంజూరు చేస్తున్నారన్నారు. డబుల్‌బెడ్‌రూం పథకంలో భాగంగా పెద్దముప్పారం, ఆగపేట, నిజానపురం గ్రామాల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఉన్నట్లైతే వారికి జూన్‌లోగా ఇళ్లు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ఇప్పటికైనా ప్రజలు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్శితుకావాలని, ఇతర పార్టీల ప్రలోభాలకు గురికావోద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పివైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, కాంట్రాక్టర్ మనోహార్, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపివో అక్బర్‌పాషా, సింగిల్‌విండో చైర్మన్ సంపెట రాము, సర్పంచ్ హిమబిందు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నరేష్, ఇమ్మడి సంధ్య, మండల పరిషత్ అధ్యక్షురాలు ఓలాద్రి ఉమ, ముత్యం వెంకన్న, హనుమాండ్ల వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

నర్సింహులపేట, మే 21, ప్రభాతవార్త

రైతులు తమతమ భూములను సారవంతం చేసుకోవడం కోసం మండలంలో పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నట్లు స్థానిక వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....మండలంలోని ఆగ్రోస్ కేంద్రంలో రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి కలిగిన రైతులు వినియోగించుకోవాలని సూచించారు.

## పేపర్ ప్రకటనలకే పంట నష్టపరిహారం

నర్సింహులపేట, మే 21, ప్రభాతవార్త

గత నెలరోజుల క్రితం కురిసిన ఆకాల వర్షాలకు నష్టపోయిన రైతుల పంటనష్ట పరిహారం కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమై, రైతులకు పంటనష్ట పరిహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిడిపి మండల అధ్యక్షులు గడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ఆకాల వర్షాలు, గాలివాన బీభత్సవాలకు పంటలు నష్టపోయిన రైతులను పరిహారం అందించి ఆదుకుంటామని ప్రభుత్వం చెప్పి నెలలు గుడుస్తున్నా ఇంతవరకు ఏఒక్క రైతుకు ఇవ్వలేదన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైన పరిహారం అందించాలని,లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకట్రావు, బాబు, శ్రీనివాస్, కుమార్, కోటి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దంతాలపల్లి, మే 21, ప్రభాతవార్త



అక్షరాలు నేర్పిన పాఠశాలలు పూర్వ విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలుగా ఉంటాయని పూర్వ విద్యార్థులు పెర్కొన్నారు. ఆదివారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 సంవత్సరానికి చెందిన పదొవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆనాటి ఉపాద్యాయులను ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందోత్సవాల మద్య కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రామయ్య, లలిత, అంతిరెడ్డి, సుధాకర్, వేణుమాధవ్‌రెడ్డి, శ్రీనివాస్, హర్షవర్ధన్‌రెడ్డి, అటెండర్స్ జాని, శేఖర్, పూర్వ విద్యార్థులు రాములు, ప్రవీణ్, పంతు, వీరేందర్, మంగిలాల్, ఉపేంద్ర, రామతార, మమత, శోభ, రమ, సుచరిత, సునిత, సుధాకర్, లింగయ్య, రమేష్, నర్సింహరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాయిశృతికి శాలువతో సన్మానం

ఇనుగుర్తి, మే 21, ప్రభాతవార్త



ఇటీవల ప్రభుత్వ ప్రకటించిన ఇంటర్మీడియేట్ పరీక్ష ఫలితాల్లో వరంగల్ ఏకశిలా కళాశాలలో ఇంటర్ చదువుకుని, ఇంటర్ బైపిసిలో 992/1000 మార్కులను సాధించిన మండల కేంద్రానికి చెందిన మాజోజు సాయిశృతిని ఆదివారం ఉమ్మడి కేసముద్రం మండలం పిఎసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్ముందు ఇదే స్పూర్తితో చదువుకుని కన్న తల్లితండ్రులు, ఉన్న ఊరు,మండలనానికి మంచి పేరు తీసుకరావాలని అశిస్తున్నామని, అభినందించారు. ఈ కార్యక్రమంలో భారాస వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి,గ్రామసర్పంచ్ దార్ల రాంమూర్తి, ఇనుగుర్తి భారాస గ్రామశాఖ అధ్యక్షులు చంద్రయ్య,ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, ఎంపిటీసి పింగిళి శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, గుండు నాగయ్య, జి శ్రీనివాస్,కట్టయ్య,బిక్షపతి, రాజాలు, వెంకన్న, కృష్ణ,శ్రీకాంత్, మహేందర్, సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటి రంగాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవ్‌గాంధీదే

నర్సింహులపేట, మే 21, ప్రభాతవార్త



ఐటీ రంగల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి, భారతదేశానికి ఐటి రంగాన్ని పరిచయం చేసిన ఘనత స్వర్గీయ రాజీవ్‌గాంధీకే దక్కుతుందని మండల కాంగ్రేస్ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గ్రామశాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్దంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, నాయకులు అలువాల శ్రీనివాస్, చిర్ర సతీష్‌గౌడ్, గౌని యాదగిరి, గుండాల బిక్షం, ఎర్రనాగి రమేష్,సోమేశ్వర్‌రావు, యాకన్న, అనీల్, రాజు, సురేష్, నరేష్,శ్రీఫాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రా మంలో ఇటీవల తమిళనాడు యాక్సిడెంట్‌లో మృతిచెందిన గోరెంట్ల భద్రయ్య కుటుంబాన్ని మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి,కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,మాజీ మండల అధ్యక్షులు బైరు అశోక్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,మండల కాంగ్రేస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, గంజి గోవర్దన్, బండపెల్లి కృష్ణ,గుగులోతు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం

నెల్లికుదురు, మే 21, ప్రభాతవార్త



మండలంలోని సౌళ్ళతండాలో విద్యుత్ షార్టు సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బాదితరైతు బానోతు వెంకన్న తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... పశువుల మేతకోసం తండాకు దగ్గర్లోనే 200 గడ్డికట్టలతో గడ్డివామును పేర్చుకున్నానని,ప్రమాధవశాత్తు విద్యుత్ తీగలు షార్టు సర్క్యూట్ కావడంతో,పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతోపాటు ఫైర్ ఇంజన్‌కు పోన్‌చేశామని ఫైర్ ఇంజన్,పోలీసులు సంఘటన స్థలానికి వచ్చినప్పటికి మంటలు ఆర్పినప్పటికి రూ.15వేల విలువైన గడ్డిదగ్ధమై బూడిదైనట్లు తెలిపారు.ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందివ్వాలని కోరుతున్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సీతక్క

ములుగు, మే 21, ప్రభాతవార్త :



ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రంగోలి రెస్టారెంట్‌ను కాంగ్రేస్ పార్టీ జాతీయ మహి ళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ వర్థంతి

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన రాజీవ్ దేశ ప్రజల గుండెల్లో ఎప్పటికి నిలిచే ఉంటాడన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, మహిళాకాం గ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాధ, మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, యాకుబ్‌పాషా, బాలు, మండల మల్లేష్, ఎలమందల శ్రీనివాస్, కన్నెబోయిన వెంకన్న, చంద్రమౌళి, శ్రీకాంత్, హరి తదితరులు



# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

వర్షాకాలం సాగు సీజన్ ప్రారంభం కానున్న క్రమంలో రైతులకు నకిలీ విత్తనాలు అమ్మే ప్రయత్నం చేస్తే అలాంటివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండలానికి చెందిన విత్తన డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. ప్రతి విత్తన డీలర్ రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలన్నారు. గ్రామాల్లో, తండాల్లో తిరుగుతూ ఎవరైనా విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. విత్తనాల విక్రయాలపై పోలీస్ నిఘా కూడా ఉంటుందన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి, లైసెన్సు లేని వ్యాపారుల



నుండి రైతులు ఎవరు కూడా విత్తనాలు ఖరీదు చేయవద్దని ఎస్ఐ రైతులకు విజ్ఞప్తి చేసారు.

## పివైఎల్ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా కేంద్రంలో వచ్చే నెల 5, 6 తేదీల్లో జరగనున్న పివైఎల్ తెలంగాణ రాష్ట్ర రెండవ మహాసభలను జయ ప్రదం చేయాలని కోరుతూ గూడూరులో ఆదివారం ఆ సంఘం నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బూర్జువా పాలక పార్టీలు అవలంబిస్తున్న దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా యువత పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ధోరణుల వల్ల నిరుద్యోగ యువత నిరాశ నిస్పృహలకు గురవుతున్నదన్నారు. పివైఎల్ రాష్ట్ర మహాసభలకు యువతీయువకులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో



కరుణాకర్, అచ్చన్న, వెంకన్న, బుచ్చిరాములు, శ్రీశైలం, సోమన్న, దేవేందర్, ప్రభాకర్, చేరాలు, రాజమల్లు, రామచంద్రు, వెంకన్న, సదానందం, యాదగిరి, యుగంధర్ పాల్గొన్నారు.

## తునికి దుంగలు పట్టివేత

*గూడూరు, మే 21, ప్రభాతవార్త*

అటవీ ప్రాంతం నుండి అక్రమంగా ట్రాక్టర్‌లో తరలిస్తున్న తునికి దుంగలను ఆదివారం పట్టుకున్నట్లు గూడూరు ఎఫ్ఆర్వో సురేష్ తెలిపారు. మండలంలోని దొరవారి తిమ్మాపురం సమీప అటవీ ప్రాంతం నుండి మొట్లతిమ్మాపురం వాచ్ టవర్ దారి గుండా ట్రాక్టర్‌లో ఈ దుంగలు తరలిస్తుండగా సిబ్బంది పట్టుకోవడం జరిగిందన్నారు. పట్టుకున్న తునికి దుంగల విలువ రూ.62వేలు ఉంటుందన్నారు. దుంగలను అక్రమంగా తరలి స్తున్న కార్లాయి గ్రామానికి చెందిన పిడబోయిన సూర్యప్రకాష్, దొరవారితిమ్మాపురం గ్రామానికి చెందిన పిడబోయిన రజికుమార్‌లై కేసులు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్వో తెలిపారు.



# రాజాపేటలో గాంధీ వర్ధంతి కార్యక్రమం

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజేపటే మండలం కేంద్రంలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఆదివారం భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్‌గౌడ్ పూలమాల వేసి ఘననివాళులర్పించారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఐటీ టెకానలజీ భారతదేశానికి ప్రవేశపెట్టిన ఘనత ఉందన్నారు. ఓటు హక్కు కూడా 21 సంవత్సరం నుండి 18 సంవత్సరాలకు వయస్సుకు రాజీవ్‌గాంధీ తగ్గించారని ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకువెళ్ళి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు చెడుదీపు అంబాబాయి, సీనియర్ నాయకులు అంకతి రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు కాసుల



భాను, పెంట గోపాల్, నర్సింలు, కనకయ్య, వేముల దేవేంద్రమ్మ, రాజయ్య, బైకని నరసింహా, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి

*వలిగొండ, ప్రభాతవార్త :*

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్గరెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ .. రాజీవ్‌గాంధీ తనయుడు రాహూల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయడానికి ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, స్థానిక సర్పంచ్ బొళ్ళ లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు మందారపు యశోద కొమరయ్య, పల్లెర్ల భాగ్యమ్మరాజు, , ఎమ్మె్ల్లా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న మంత్రి హరీష్‌రావు పర్యటన

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు**

*మిర్యాలగూడ క్రైం, మే 21 ప్రభాతవార్త*

ఈనెల 26న మంత్రి హరీష్‌రావు మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డిల చేతులమీదుగా ఏరియా అసుపత్రిలో 200 పడకల గదుల బిల్డింగ్‌కు శంకుస్థాపక చేయడంతో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా బస్తీ దవాఖాన, 28 పిహెచ్‌సి సబ్ సెంటర్ల నిర్మాణానికి రానున్నట్లు తెలిపారు. మంత్రుల నియోజకవర్గ పర్యటన విజయవంతం చేయాలని పలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్‌ఛైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, మే 21 ప్రభాతవార్త*

ప్రభుత్వ సబ్సిడీ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌సి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు మారేపల్లి అశోక్ అన్నారు. అదివారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ సబ్సిడీ పథకాల గురించి అవగాహన కల్పించారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధినిచ్చే అనేక ప్రభుత్వ పథకాల గురించి తెలుసుకొని మరో 10మందికి ఉపాధినిచ్చే పరిశ్రమలను స్థాపించుకోవచ్చుని సూచించారు. సబ్సిడీతో పాటు బ్యాంక్‌లోన్లు, ప్రాజెక్టు రిపోర్టులు, ఉచిత శిక్షణను కల్పిస్తున్నాయని, దళిత గిరిజన బలహీనవర్గాల యువత వాటిని అందిపుచ్చుకోవాలన్నారు. గొర్రెలు, కోళ్లపెంపకం, డైరీఫార్మ్, కమర్షియల్ వాహనాలు, ఇటుకల తయారీ తదితర పరిశ్రమలు స్థాపించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్, కొత్తపల్లి బాబురావు, డేవిడ్, విజయ్, శ్రీనివాస్, పోలేపల్లి రాము, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుమతి ప్రదానోత్సవం

*మేళ్ళచెరువు మే 21 ప్రభాతవార్త*



స్థానిక మరియామాత దేవాలయంలో ఆదివారం వార్షిక మహోత్సవ ముగింపు కార్యక్రమాలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం, కొవ్వొత్తుల సమర్పణ, ఆరాధనలు, విశేష బలిపూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ముడెం వీరారెడ్డి, ఫాదర్లు తుమ్మ ఇన్నారెడ్డి, చిన్నపరెడ్డి, బాలిరెడ్డి, సాగర్, తరుణ్, కరుణాకర్, జ్ఞానేష్, నరేష్‌తోపాటు ఆలయ పూజారులు, గుడిపెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎంపీ కోమటిరెడ్డిని సన్మానించిన సర్పంచ్ నగేష్

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఇటీవల ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించిన బొడ్రాయి నాభిశిల ప్రతిష్టాపన మహోత్సవానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్ మర్యాదపూర్వకంగా కలిసి మెమోంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, బొంత అంజయ్య, గుండేగాని కిరణ్, గడ్డం హరీష్, దిగోజు భరత్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం ఛాంపియన్షిప్ క్రీడాట్రోఫీ జిల్లాస్థాయి పోటీలు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ పట్టణంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నేడు(సోమవారం) ముఖ్యమంత్రి జిల్లాస్థాయి పోటీలు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఈనెల 15నుంచి 17వరకు మండలాల్లో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లాస్థాయి క్రీడలను నేటి నుంచి మూడురోజుల పాటు నిర్వహించి ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనరబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్రస్థాయి క్రీడలకు పంపించనున్నట్లు తెలిపారు. మండలాల్లో నిర్వహించిన చాంపియన్షిప్లో సెలెక్ట్ అయిన క్రీడాకారులు తమ ఆధార్కార్డు, పుట్టిన తేదీతో సహా ఉదయం 9గంటలకు స్టేడియంలో రిపోర్టు చేయాలన్నారు. నుటి నుంచి నిర్వహించే జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో స్విమ్మింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, హ్యాండ్బాల్, బాస్కెట్బాల్, తదితర క్రీడల్లో ఆసక్తి ఉన్న యువత ధర్మకంచలోని మినీస్టేడియంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



యాదగిరిరెడ్డి, స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్రెడ్డి హాజరవుతారని తెలిపారు.

# జీవో నెంబర్ 76 ప్రకారం పట్టాల పంపిణీ

## పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ

## మున్సిపాలిటికి 30 కోట్లు మంజూరు



భూపాలపల్లి, మే21, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 30 కోట్లను విడుదల చేసినట్లు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గంలో పర్యటన సందర్భంగా రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ను మున్సిపాలిటి అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు విడుదల చేయాలని కోరటం జరిగిందన్నారు. ఈ మేరకు స్పందించిన మంత్రి కేటిఆర్ రూ. 30 కోట్లు మంజూరు చేసినట్లు ఉత్తర్వులు జారీ చేయటం జరిగిందని వెల్లడించారు. భూపాలపల్లి నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పధంలో తీసుకుపోయేందుకు సహకరిస్తున్న సీఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్లకు కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజి, ఆయుష్ కాలేజి ఏర్పాటు చేసేందుకు సహకరించారని, అదే విధంగా పట్టణ అభివృది కోసం ఇప్పటికే నాలుగు కోట్లను విడుదల చేయగా మరో రూ. 30 కోట్లను కేటాయించటం జరిగిందని వివరించారు. భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు కోసం ప్రవేట్ ఏజన్సీ ద్వారా సర్వే నిర్వహించటం జరుగుతుందని, త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటించారు. ఆగస్టు చివరి నాటికి జిల్లా కలెక్టర్ కార్యాలయంను సీఎం కేసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించుటకు పనులను వేగవంతం చేస్తున్నామని అన్నారు. జీవో నెంబర్ 76 ప్రకారం భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని సుభాస్కాలనీ, యాదవకాలనీ వాసులకు పట్టాలు పంపిణీ చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శతాబ్ది ఉత్సవాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జూన్ 2 నుండి 21వ తేదీ వరకు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. సింగరేణి క్వార్టర్స్ను ఇతరులకు 400 క్వార్టర్స్ కేటాయిస్తున్నట్లు కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏ మాత్రం నిజం లేదని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో మొదటి దశ విజయవంతం అయినందున రెండవ దశ ఇండ్లను పారదర్శకంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కుల వృత్తులను ప్రోత్సహించటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించటం జరిగిందని, త్వరలో అట్టి కార్యక్రమం రాష్ట్రంలో చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులు... జర జాగ్రత్త.!





చెన్నారావుపేట, మే 21, ప్రభాతవార్త

ప్రధాన రహదారికి పడిన గొయ్యితో ప్రమాదం పొంచి ఉన్న సంఘటన మండలంలోని అక్కల్చెడ గ్రామంలో నెలకొంది. స్థానిక రాళ్లకుంట మత్తడి వద్ద వరద తాకిడికి ఓ వైపు రోడ్డు ధ్వంసమైపోయింది. ఇన్ని రోజుల పాటు చెట్లు పిచ్చిమొక్కలతో కనిపించని ఈ గొయ్యి ప్రస్తుతం కొట్టచ్చినట్లుగా దర్శనమిస్తుంది. ఇదే దారిగుండా నిత్యం అక్కల్చెడ పరిసర తండాల వాసులంతా మండల కేంద్రానికి వచ్చి వెళుతుంటారు. అలాగే ప్రైవేటు పాఠశాలల వ్యాన్లు సైతం వస్తుంటాయి. ప్రస్తుతం రోడ్డుకు పడిన ఈ గొయ్యి పెను ప్రమాధకరంగా మారిపోయింది. అయినా మాత్రం రోడ్డు సమానంగా కనిపించినప్పటికి ఓ వైపు దెబ్బతిని సొరంగం లాగా కనిపిస్తుంది. నాడు రోడ్డు నిర్మాణ సమయంలో పైప్లైన్లు వేశారు తప్పా పైన కల్వార్టు నిర్మించకపోవడం సమస్యగా మారిపోయిందంటున్నారు. పెద్ద వాహనాలతో ఈ గొయ్యి కృంగిపోయే పరిస్థితి ఉందంటున్నారు. అప్రమత్త లేనిచో ప్రయాణికులకు ప్రమాదం పొంచి ఉందంటున్నారు. ఈ గొయ్యితో ప్రమాదం ఎదరవుతున్న సంబందిత అధికారులు, గ్రామపంచాయతీ కానీ పట్టించుకోవడం లేదంటున్నారు. కనీసం అక్కడ ప్రమాదం ఉందనే హెచ్చరిక బోర్డు సైతం ఏర్పాటు చేయడం లేదంటున్నారు. ఎవరికైనా ప్రమాదం జరగక ముందే అధికారులు, ప్రజాప్రతినిదులు మేల్కొని తగిన నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

# క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

తొర్రూరు రూరల్, మే21, ప్రభాతవార్త

ఈ నెల 25,26,27 తేదీలలో ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో జరుగే 42వ జాతీయస్థాయి క్రీడలకు వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర జట్టుకు పంచాయతీరాజ్శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆదివారం దుస్తులను పంపిణీ చేశారు. షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంగళపల్లి శ్రీనివాస్, చెడుపల్లి ఐలయ్య, కోచ్మేనేజర్లు పవన్, మంజునాథ్, వంగాల శ్రీకాంత్, మందుల యాకయ్య, మంగళపల్లి మురళి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# భూకబ్జాల బండి పై సిపికి ఫిర్యాదు

## నకిలీ ధస్తావేజులతో ఆక్రమణ చేశాడని ఆరోపణ

## అంగబలం అర్ధబలంతో బెదిరింపులకు పాల్పడుతున్నాడు

## రోడ్డున పడనున్న నలభై వరకు కుటుంబాలు

## సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని అభ్యర్ధన

వరంగల్ ప్రభాతవార్త మే 21:

అది వారసత్వంగా వచ్చిన భూమి కానీ..కష్టపడి కొనుగోలే చేసిన స్థలమైనా గానీ నకిలీ ధస్తావేజులతో ఆక్రమణకు దిగుతున్న ఘనుడతడు. రెండు మూడు ధశాబ్దాల క్రితం కొనుగోలు చేసిన ప్లాట్లపైన కన్నేసి తన సొంతం చేసుకుంటున్నాడు. అధికార రాజకీయ ఆర్థిక బలంతో ఎవరినైనా మసిపూసి మారేడు కాయ చేసి చూపించడంలో సిద్ధ హస్తుడు. రిజిస్ట్రేషన్ సాదాబైనామా నుండి గిఫ్ట్ సెటిల్ మెంట్ సేల్ డీడ్ ఇలా ఎవరికి అర్ధం కాకుండా చేయంచడంలో మహా మాయగాడు. రెవన్యూ శాఖ పోలీస్ శాఖ ముల్సిపల్ శాఖ రాజకీయ నాయకులను ఎవరినైనా బురిడి కొట్టించి మోసం చేయడంలో రంగుల మర్చే వేషగాడు. కోట్ల రూపాయల విలువ చేసే భూములను హాంఫట్ చేసి హుందాగా తిరుగుతూ ఎవరికైనా చుక్కలు చూపెట్టగల చదువురాని మేధావి.



### బండి భూబాగోతం:

వరంగల్ తూర్పు ఉర్సు గుట్టా సమీపంలో ఎకరాల కొద్దీ భూమని కబ్జాచేసిన ఓ భూకబ్జాదారుడిపై ఏకకాంలంలో సుమారు 18 మంది వరకు భాధితులు వరంగల్ పోలీస్ కమీషనర్కు పిర్యాదు చేయడంపై నగరంలో చర్చనీయాంశం అవుతుంది. చదువు సరిగా రాదు కానీ ఏ ల్యాండ్ ఎలా కబ్జాచేయాలో ఆయనకంటే మించిన వారు లేరని పించేలా ఆయన లీలు ఉంటాయని అదపి గురించి తెలిసిన వారు చర్చించు కుంటున్నారు. ఈ ఒక్కడి చర్యల వలన సమూరు నలభై మంది వరకు భాధితులు ఏండ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. భాదితుల్లో ఓ పోలీస్ ఉన్నత అధికారి, ఓ సైనికుడు ఓ మాజీ కార్పోరేటర్, ఉధ్యోగులు ఉన్నట్టుగా సమాచారం.వారసత్వంగా సంక్రమించిన స్థలాలను సైతం నకిలీ ధస్తావేజులు తయారు చేసి కబ్జా చేయడంతో ఓ



వ్యక్తి తన ప్లాట్ కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయాడని బాధితులు ఆరోపిస్తున్నారు. కొడుకు నుండి తండ్రికి తండ్రినుండి తల్లికి తికమక రిజిస్ట్రేషన్లు చేయించి ఆగం చేస్తున్నాడని భాదితులు వాపోతున్నారు. ఇల్లుకోసం కొందరైతే ఇంటి ఆడబిడ్డ పెళ్ళికోసం మరోకరైతే ఉన్నత చదువు చదివి షాపుకోసం మరోకరు ఇలా ఏదో ఒక రకంగా కోనుగోలు చెసిన ప్లాట్లను దౌర్జన్యంగా కబ్జా చేయడంతో భాధితులు కన్నీరు పర్యంతం అవుతున్నారు. ఉన్న పనులు వదిలి పెట్టి కోర్టు చుట్టూ స్టేషన్ల చుట్టూ తిరగడంతోనే రెండు దశాభ్ధాలుగా అలిసి పోతున్నామని వాపోతున్నారు.

### సిపి సారే న్యాయం చేయాలి:

గత రెండు దశాభ్ధాలుగా అంగుళం కూడా ముందకు జరగని తమ భూమి పంచాయితీ వరంగల్ పోలీస్ కమీషనర్కు పిర్యాదు చేసిన నాలుగు రోజుల్లో తమకు న్యాయం జరిగేలా అడుగులు పడ్డాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు స్పందించడం టాస్క్ఫోర్స్ అధికారులు స్థలాలను ఆదివారం సంధర్శించడం చూస్తుంటే బీడు బారిన తమ హృదయాలు తిరిగి చిగురించినట్లు సంతోషిస్తున్నారు. స్వంత ఇంటి కళకోసం కొందరైతే కుటుంబ అవసరాలు తీరే అవకాశం వస్తుందని తమ కళల స్వప్నాలు తీరనున్నాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సిపి సారే స్వయంగా చోరవ తీసుకుని ఆయన హయాంలో తమకు న్యాయం జరుగుతుందని తమ కుటుంబాలు వరంగల్ పోలీస్ కమీషనర్కు సదా ఋణపడి ఉంటామని ఈ సంధర్భంగా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నారు.